జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528



నిజామాబాద్ | శుక్రవారం 8 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 94 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

విక్రం సంవత్సరం – పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ – 1946, ఆషాఢము 17 పుర్నిమంతా – 2081, ఆషాఢము 16 అమాంత – 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


# గాలివాన బీభత్సం

**తడిసి ముద్దయిన ధాన్యం.. దయనీయ స్థితిలో రైతాంగం**

**అకాల కష్టాలు.. రైతు కంట కన్నీళ్లు**

**కొనుగోళ్లు చేయకుండా సతాయిస్తున్న సర్కారు**

**అన్నదాతలను దెబ్బ కొడుతున్న వర్షాలు**







మోర్తాడ్/భీమ్‌గల్/ధర్పల్లి/సిరికొండ/వేల్పూర్/ఏర్గట్ల

అన్నదాతకు దెబ్బ మీద దెబ్బ పడుతున్నది. కష్టపడి పండించిన పంటను కొనుగోలు చేయకుండా ఓవైపు రేవంత్ సర్కారు సతాయిస్తున్నది. మరోవైపు అకాల వర్షాలతో ప్రకృతి ఆగం జేస్తున్నది. ప్రతికూల పరిస్థితులు వెంటాడుతుండడంతో రైతాంగం ఆందోళన చెందుతున్నది. జిల్లాలోని పలు ప్రాంతాల్లో గురువారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది. మోర్తాడ్, కమ్మర్‌పల్లి, వేల్పూర్, ఏర్గట్ల, ధర్పల్లి, సిరికొండ తదితర మండలాల్లో బలమైన గాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యంతో పాటు కాంటాలు వేసిన బస్తాలు సైతం తడిసి ముద్దయ్యాయి.

**ఆందోళనలో రైతులు..**

కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. సర్కారు తీరును నిరసిస్తూ ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు, రాస్తారోకోలు చేస్తున్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో అటు ప్రభుత్వం, ఇటు అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్లెక్కుతున్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో తీవ్ర జాప్యం జరగడం, వర్షాలు వస్తే తమ పరిస్థితి ఏమిటని ప్రతిచోటా అధికారులను నిలదీస్తూనే ఉన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ గురువారం కమ్మర్‌పల్లిలోనూ రాస్తారోకో చేశారు. రైతులు ఆందోళన చెందుతున్నట్లుగానే అకాల వర్షం రానే వచ్చింది. వడ్ల కుప్పలను ముంచెత్తింది. ధాన్యాన్ని కాపాడుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డ రైతులు.. సర్కారుపై మరింత రగిలి పోతున్నారు. కొనుగోళ్లు సజావుగా సాగితే తమకు ఈ పరిస్థితి వచ్చేదా? అని రైతులు మండిపడ్డారు.

**కల్లాల్లోనే ధాన్యం..**

యాసంగి పంట కోతలు దాదాపు పూర్తి కావొచ్చాయి. కానీ, కొనుగోళ్లు ఇంకా ఊపందుకోలేదు. ఎక్కడా చూసినా ధాన్యపు రాశులే దర్శనమిస్తున్నాయి. వడ్లు ఆరబెట్టి కుప్పలు పోసి 20 రోజులు దాటుతున్నా కాంటాలు వేసింది లేదు. కల్లాలు దాటించింది లేదు. ఇక, దొడ్డు వడ్లు అంటే అసలు అటువైపు కన్నెత్తి చూడడమే లేదు. ఈ నేపథ్యంలో అకాల వర్షాలు అన్నదాతలను ఆగం జేశాయి. ధర్పల్లితో పాటు మైలారం, దుబ్బాక తదితర గ్రామాల్లో భారీ వర్షం కురిసి వడ్లు తడిసి పోయాయి. సిరికొండ మండలంలోనూ గాలివాన ఆగం జేసింది. ధాన్యం తడిసి పోవడంతో రైతులకు కంటతడి మిగిలింది. గాలుల కారణంగా కొన్ని గ్రామాల్లో చెట్లు విరిగిపోయాయి. ఇండ్ల పైకప్పులు కొట్టుకుపోయాయి. విద్యుత్ స్తంభాలు విరిగి పడ్డాయి. దీంతో కరెంట్ సరఫరాకు అంతరాయం కలిగింది.

# టెక్రియాల్‌లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు



కామారెడ్డి పట్టణ పరిధిలోని టెక్రియాల్‌లో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించబడింది. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహప్రవేశం చేసిన లబ్ధిదారులను అభినందించి వారికి వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య సాగింది.

ఈ సందర్భంగా మాట్లాడిన షబ్బీర్ అలీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా సొంతిల్లు లేక అద్దె ఇళ్లలో జీవనం సాగిస్తున్న నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గౌరవప్రదమైన జీవితం అందుతోందన్నారు. “ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి భద్రత, ఆత్మగౌరవానికి ప్రతీక. ఆ గౌరవాన్ని ప్రతి పేద కుటుంబానికి అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది” అని స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల అభ్యున్నతి కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలు అవుతున్నాయని తెలిపారు.



## రైతులకు తప్పని తిప్పలు

అదనపు తరుగుతో వేదింపులు

రోడ్డుక్కుతున్న అన్నదాతలు

అధికారులు పర్యవేక్షణ లోపం



**బీర్కూర్, ప్రజా జ్యోతి, మే 7**ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులకు లేకుండా కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేసినా... క్షేత్ర స్థాయిలో అది అమలు కావడం లేదు. అదనపు తరుగుతో రైతులకు పలు మిల్లులు తీవ్ర నష్టాన్ని చేకూరుస్తూనే ఉన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం దీనికి ఒక కారణంగా తెలుస్తుంది. కామారెడ్డి జిల్లా బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలాలో అదనపు తరుగుతో రైతుల ఇబ్బందులపై ప్రత్యేక కథనం.రెండు రోజుల క్రితం కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండల కేంద్రంలోని ప్రధాన రోడ్డుపై పలువురు రైతులు తరుగు పేరిటా తమను మిల్లర్లు వేస్తున్నారని ధర్నాకు దిగారు. ఒక రోజు క్రితం అదేవిధంగా సంగెం గ్రామానికి చెందిన కొంతమంది రైతుల నుంచి ఓ మిల్లు యజమాని అదనపు తరుగు తీయడంతో ఈ విషయమై ఆ రైతులు జిల్లా కలెక్టర్తో పాటు జిల్లా ఫౌర సరఫరాల శాఖ అధికారికి సైతం ఫోన్లో ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం జరగని ఏడల న్యాయస్థానానికి సైతం ఆశ్రయిస్తామని ఆ రైతులు పేర్కొన్నారు. ఇది ఇక్కడనే కాకుండా ఉమ్మడి బీర్కూర్ మండలంలోని ఆయా గ్రామాలలో మిల్లుల తీరు ఇలానే ఉండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పర్యవేక్షణ లోపం ఓ కారణం...కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తూ.., వెనువెంటనే లారీలు, ఇతర వాహనాల ద్వారా ధాన్యం బస్తాలను మిల్లులకు తరలించేలా మండల ఆయా శాఖల అధికారులు పర్యవేక్షించాల్సిన అవసరం ఉంది. కానీ మండలంలోని అధికారుల పర్యవేక్షణ లోపంతో రైతులు నేటికి అదనపు తరుగుతో ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. ఇకనైనా అధికారులు పర్యవేక్షణ పెట్టి రైతుల ఇబ్బందులు తీరుస్తారా..? షరా మామూలుగా తీసుకుంటారనేది వేచి చూడాల్సిందే

## నష్ట పరిహారం చెల్లించిన తర్వాతే భూ సేకరణ



**సదాశివనగర్, మే 07 (ప్రజాజ్యోతి)** మండలం లోని లింగంపల్లి గ్రామంలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించిన తర్వాతనే భూ సేకరణ చేపట్టాలని సర్పంచ్ టేక్రియాల లావణ్య-రమేష్. ఉప సర్పంచ్ ఎడ్ల గంగారం అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామసభ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసి టీజీ ఐ ఐ సి లో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించే వరకు టీ జీ ఐ ఐ సి కంపెనీ అప్రోచ్ రోడ్ భూ సేకరణ సర్వే నిలిపివేయాలని తీర్మానం చేసినట్టు సర్పంచ్ టేక్రియాల లావణ్య రమేష్. ఉపసర్పంచ్ ఎడ్ల గంగారం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సత్యనారాయణ,గిర్ధావార్,సర్వేయర్, జిపిఓ మరియు పాలకవర్గ సభ్యులు రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## కామారెడ్డి పట్టణంలో నగల దుకాణాల భద్రతపై పోలీసుల ప్రత్యేక నిఘా



- వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలి -- డీఎస్పీ ఎస్. మధుసూదన్

**కామారెడ్డి ప్రతినిధి మే 07. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి పట్టణంలోని నగల దుకాణాల భద్రతను మరింత కట్టుదిట్టం చేసే దిశగా కామారెడ్డి పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్లో పట్టణంలోని నగల దుకాణాల యజమానులతో కామారెడ్డి డీఎస్పీ ఎస్. మధుసూదన్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆస్తి నేరాల నివారణ లక్ష్యంగా నిర్వహించిన ఈ సమావేశంలో వ్యాపారులు పాటించవలసిన భద్రతా ప్రమాణాలపై డీఎస్పీ పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగల దుకాణాల యజమానులు పగలు మరియు రాత్రి వేళల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి దుకాణం వద్ద అనుభవజ్ఞులైన సెక్యూరిటీ గార్డులను నియమించుకోవాలని, దుకాణం లోపల మరియు వెలుపల ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు 24 గంటల పాటు నిరంతరం పనిచేసేలా చూసుకోవాలని తెలిపారు. అలాగే, ఆధునిక భద్రతా వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని పేర్కొన్నారు. అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా దుకాణాల పరిసరాల్లో సంచరిస్తున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఆస్తి నేరాల నివారణలో వ్యాపారుల సహకారం ఎంతో కీలకమని, భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడం ద్వారా శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని డీఎస్పీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణంలోని పలువురు నగల దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ కు సన్మానం



**నాగిరెడ్డిపేట్,మే7(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహించి,సదాశివనగర్ మండలానికి బదిలీపై వెళ్తున్న మనోహర్ రావుకు ఎస్సై భార్గవ్ గౌడ్,సిబ్బందితో కలిసి గురువారం సన్మానం చేసారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో బదిలీపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ మనోహర్ రావు అందించిన సేవలు మరువలేనివని,విధి నిర్వహణలో వారు చూపిన అంకితభావం,క్రమశిక్షణ తోటి సిబ్బందికి స్ఫూర్తి దాయకమని సూచించారు.సన్మానించిన వారిలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్



**రామారెడ్డి మే 07(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి కాంసెన్సీ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొన్ని మండలల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ను అధిష్టానం ఆదేశాల మేరకు నూతనంగా నియమించడం జరిగింది. ఇందులో భాగంగా గతంలో మండల అధ్యక్షునిగా పనిచేసిన మొగుళ్ల ప్రవీణ్ గౌడ్ తిరిగి మళ్లీ నూతనంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికవ్వడంపై సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే మదన్మోహన్రావు కు, పార్టీ కార్యకర్తలకు, కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## ఫీజు బకాయల సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి

- పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేసే విధంగా ప్రభుత్వం పైన ఒత్తిడి తేవాలని ఎమ్మెల్సీ కోదండరాం కి విజ్ఞప్తి



**కామారెడ్డి ప్రతినిధి మే 07. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా పెండింగ్ ఫీజు బకాయిలు రాకపోవడంతో అధ్యాపకులు కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజుబకాయలు విడుదల చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వపై ఒత్తిడి తీసుకురావాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు ఎమ్మెల్సీ కోదండరాం కు విజ్ఞప్తి చేయడం జరిగింది. మూడు సంవత్సరాల కు సంబంధించిన బకాయిలు రాకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని ప్రతి నెల 600 కోట్ల రూపాయలను విడుదల చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం 1200 కోట్ల రూపాయలను మాత్రమే విడుదల చేసి మిగిలిన పెండింగ్ బకాయిలను విడుదల చేయటం లేదని వాటిని వెంటనే విడుదల చేసి వివిధ రకాలైన కోర్సులను పూర్తి చేసుకున్న విద్యార్థులకు అధ్యాపకులకు యాజమాన్యాలకు న్యాయం చేయాలని ఈ విషయాన్ని వెంటనే సీఎం దృష్టికి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవలే ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసినందున టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సన్మానం నూతన కామారెడ్డి జిల్లా తెలంగాణ జన సమితి అధ్యక్షుడిగా నియామకమైన కుంభాల లక్ష్మణ్ యాదవ్ కు అభినందనలు తెలియజేశారు.

## సబ్సిడీ ద్వారా రైతులకు యంత్ర పరికరాలు.

-సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ సూచన



**నాగిరెడ్డిపేట్,మే7(ప్రజాజ్యోతి):** సబ్సిడీ ద్వారా రైతులకు యంత్ర పరికరాలు అందిస్తుందని,రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారులు తెలిపారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వారోత్సవాలను గురువారం మండల కేంద్రంలో రైతు వేదికలో నిర్వహించారు.ఈ వారోత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు వ్యవసాయ క్షేత్రాలు సౌర విద్యుత్ కేంద్రాలు,వ్యవసాయ శాఖ మరియు విద్యుత్ శాఖ అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యుత్ శాఖ ఏడిఈ సతీష్ రెడ్డి మాట్లాడుతూ.... పీఎం కుసుమ్ పథకం గురించి వివరిస్తూ రైతులు వ్యవసాయ మరియు బంజారా భూముల్లో సౌర విద్యుత్ ఏర్పాటు చేసుకోవడానికి రైతులకు ప్రభుత్వం సబ్సిడీని అందిస్తుందని తెలియజేశారు వ్యవసాయ క్షేత్రాలలో సౌర విద్యుత్తు కలిగే లాభాల గురించి కూడా రైతులకు వివరించడం జరిగింది అదేవిధంగా వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ యాంత్రికరణలో భాగంగా రైతులకు అవసరం ఉన్న యంత్రపరికరాలను గత సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా దరఖాస్తు చేసుకోగలరని రైతులకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏడీఏ సతీష్ రెడ్డి, ఏఈ నాగరాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రశాంత్ కుమార్, రవీందర్, ఎస్ఎల్ఐ సత్యనారాయణ, లైన్ ఇన్స్పెక్టర్ సురేందర్, ఆత్మా కమిటీ డైరెక్టర్లు లక్ష్మణ్ ఠాగూర్, కిష్టయ్య,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మరావుపేట్ లో చలివేంద్రం ప్రారంభం

ఎండల తీవ్రత లో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించిన గ్రామ సర్పంచ్ ఉమర్



**సదాశివనగర్, మే 07 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం ధర్మరావుపేట్ గ్రామంలో వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజలకు చల్లని తాగునీరు అందించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ ఉమర్ ఘనంగా ప్రారంభించారు. గ్రామ ప్రజలకు ఎండకాలం లో తాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉమర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ గ్రామ పంచాయతీ ముఖ్య బాధ్యత అని పేర్కొన్నారు. మండుతున్న ఎండల నేపథ్యంలో రైతులు, కూలీలు, వృద్ధులు, మహిళలు చల్లని తాగునీటిని వినియోగించుకునే విధంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. చలివేంద్రం ప్రారంభ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ సెక్రటరీ, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రజలు అభినందిస్తూ సర్పంచ్ ఉమర్. కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అశోక్ రెడ్డి. పాలకవర్గ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి లో కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒక్కటే బిజెపి కౌన్సిలర్ల ఆరోపణ

జండాలు వేరు కానీ అజెండా ఒకటే

కో - ఆప్షన్ ఎన్నికల్లో ములాఖాత్ అయ్యారని విమర్శ



**కామారెడ్డి ప్రతినిధి మే 07. (ప్రజాజ్యోతి)** గురువారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కో ఆప్షన్ ఎన్నికల అనంతరం బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్ లు మీడియాతో మాట్లాడటం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ 16 మంది మున్సిపల్ కౌన్సిలర్ లు మాట్లాడుతూ నేడు జరిగిన కో ఆప్షన్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్,బిఆర్ఎస్ ల బంధం మరోసారి బట్టబయలు అయ్యిందని అన్నారు. బీజేపీ తరుపున కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి సూచించిన పార్టీబలపరిచిన అభ్యర్థులకు 16 మంది కౌన్సిలర్లము ఓటు వేశామని కానీ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ములాఖాత్ అయ్యి బిఆర్ఎస్ ఒకటి, కాంగ్రెస్ మూడు చొప్పున పంచుకొని తాము వేరు వేరు కాదు అని, జండాలు వేరు కానీ అజెండా ఒకటే అని మళ్ళీ ఒకసారి నిరూపించాయి అని, చైర్మన్, వైస్ చైర్మెన్ ఎన్నిలప్పుడు కూడా ఇలాగే చేశారని , బయట మాత్రం ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నట్టు బిఆర్ఎస్ నటిస్తుందని అన్నారు. కామారెడ్డి ప్రజలు అంతా గమనిస్తున్నారని అన్నారు.

## పాల్వంచలో “ఆపరేషన్ కగర్” అమరవీరుడు వడ్ల శ్రీధర్ వర్ధంతి - ఘన నివాళి



కామారెడ్డి ప్రతినిధి మే 07. (ప్రజాజ్యోతి) దేశ రక్షణలో భాగంగా జరిగిన “ఆపరేషన్ కగర్”లో అమరుడైన పాల్వంచ గ్రామ వాస్తవ్యులు వడ్ల శ్రీధర్ మొదటి వర్ధంతిని బుధవారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చిత్రపటానికి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి అమర జవాన్ త్యాగాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్ మాట్లాడుతూ, “శ్రీధర్ పాల్వంచ బిడ్డ. దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఆయన త్యాగం మరువలేనిది. ఆపరేషన్ కగర్లో ఆయన చూపిన తెగువ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. ఆయన కుటుంబానికి గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. వచ్చే ఏడాది గ్రామంలో శ్రీధర్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు తీర్మానం చేస్తాం” అని హామీ ఇచ్చారు. గ్రామ యువకులు మాట్లాడుతూ, శ్రీధర్ జ్ఞాపకార్థం ప్రతి ఏటా రక్తదాన శిబిరం, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమరవీరునికి జోహార్లు అర్పించారు.

## బదిలీపై వెళ్తున్న పోలీస్ సిబ్బందికి సన్మానం



ఎస్సై అనిల్ కుమార్

**కామారెడ్డి ప్రతినిధి మే 7 (ప్రజా జ్యోతి)** మాచారెడ్డి పోలీస్ స్టేషన్ లో సుమారు గత 5 సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తున్న ఏ. శ్రీకాంత్ కానిస్టేబుల్-839, భిక్నూర్ పోలీస్ స్టేషన్ కు, ఎస్. రాజేశ్వరి -567, రాజాంపేట్ పోలీస్ స్టేషన్ కు,బి. ప్రకాష్ కానిస్టేబుల్-2512, కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ కు,ఎ.సౌన్య-2699, రాజాంపేట్ పోలీస్ స్టేషన్ కు, మాచారెడ్డి పోలీస్ స్టేషన్ నుండి బదిలీ కావడం జరిగింది. బదిలీ పై వెళ్తున్న వారిని, గురువారం ఎస్సై అనిల్ కుమార్ మారియు పోలీస్ సిబ్బంది గణంగా చాలువ తో సన్మానించడము జరిగింది. పై వారందరూ బావిష్యత్తు లో మంచి స్థానానికి చేరుకోవాలని మాచారెడ్డి పోలీస్ స్టేషన్ ఇబ్బంది తెలపడం జరిగింది.

## వేసవిలో పశువుల సంరక్షణపై అవగాహన కార్యక్రమ పోస్టర్ల ఆవిష్కరణ



**కామారెడ్డి ప్రతినిధి మే 07. (ప్రజాజ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం వైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వేసవిలో పశువుల సంరక్షణ, యాజమాన్యంపై అవగాహన కల్పించేందుకు రూపొందించిన పోస్టర్లు, కరపత్రాలను గురువారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. వేసవి కాలంలో పశువులకు తగిన ఆహారం, తాగునీరు, నీడ, ఆరోగ్య సంరక్షణ చర్యలపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా 2026 మే 8న జిల్లాలో పశువుల ఆరోగ్య శిబిరాలు, మేలుజాతి పశువుల అభివృద్ధి, కృత్రిమ గర్భాధానం, పశు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. రైతులు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు

# శ్రీ కాలభైరవ స్వామి అభివృద్ధికి ప్రత్యేక కృషి

**ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు**
**దేవస్థాన అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం**

**రామారెడ్డి మే 07 (ప్రజా జ్యోతి)** ఈసన్నపల్లి-రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీ కాలభైరవ స్వామి ఆలయ అభివృద్ధికి ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి భక్తులలో అపార నమ్మకం కొలిచిన వారికి కొంగు బంగారం శ్రీ కాలభైరవ స్వామి దేవస్థాన అభివృద్ధిపై ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలపై ఆలయ కమిటీ సభ్యులతో సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశంలో దేవస్థాన చైర్మన్ ప్రభు రామచంద్రం గుప్తా,టెంపుల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ చింతల శంకర్, అభివృద్ధి కమిటీ డైరెక్టర్లు,రామారెడ్డి సర్పంచ్ బండి ప్రవీణ్, ఇస్సనపల్లి సర్పంచ్ దోకి లచ్చయ్య, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఆలయ పరిసరాల అభివృద్ధి, రహదారులు, తాగునీటి సౌకర్యం, లైటింగ్, పార్కింగ్, మరుగుదొడ్లు, భక్తుల భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే సూచించారు.దేవస్థాన అభివృద్ధి కార్యక్రమాలలో చైర్మన్ మరియు డైరెక్టర్లు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఆలయంలో నిర్వహించే ప్రతి ఉత్సవం, పూజా కార్యక్రమం మరియు ప్రత్యేక వేడుకల్లో కమిటీ సభ్యులందరూ చురుకుగా పాల్గొనాలని సూచించారు.దేవస్థాన నిధుల సమీకరణ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని, గతంలో విరాళాలు అందించిన దాతలను తిరిగి సంప్రదించి ఆలయ అభివృద్ధికి సహకరించేలా ప్రోత్సహించాలని సూచించారు.చైర్మన్ స్వయంగా ముందుండి విరాళాలు అందించడం ద్వారా ఇతర దాతలకు ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు.దాతలతో ప్రత్యక్షంగా సమావేశమై దేవస్థానంలో జరుగుతున్న ధార్మిక, సేవా కార్యక్రమాలు మరియు చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి వివరించాలని ఎమ్మెల్యే తెలిపారు. దీనివల్ల దాతల్లో విశ్వాసం పెరిగి మరింత సహకారం లభిస్తుందని అభిప్రాయపడ్డారు.ఆలయంలో జరిగే ప్రత్యేక పూజలు, ఉత్సవాలు మరియు సేవా కార్యక్రమాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.ముఖ్యంగా ఫ్లెక్సీలు, బ్యానర్లు, సోషల్ మీడియా మరియు వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రచార కార్యక్రమాలను బలోపేతం చేయాలని తెలిపారు. ప్రముఖులు, సినీ మరియు రాజకీయ నాయకులు ఆలయాన్ని సందర్శించినప్పుడు వారికి గౌరవప్రద స్వాగతం పలికి, వారి దర్శనాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.దేవస్థాన వాస్తు సంబంధిత అంశాలపై కూడా సమావేశంలో చర్చ జరిగింది.అవసరమైతే ఆలయ పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న కొన్ని కుటుంబాలకు ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించే అంశాన్ని పరిశీలించాలని కమిటీ సభ్యులకు సూచించారు. దీనిపై సంబంధిత అధికారులతో చర్చలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.దేవస్థాన అధికారిక వెబ్‌సైట్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, డొమైన్, హోస్టింగ్ మరియు సాంకేతిక నిర్వహణ కోసం అవసరమైన నిధుల సమీకరణలో కమిటీ సభ్యులు, దాతలు సహకరించాలని కోరారు.



దేవాలయ ఆదాయం, ఖర్చులు, విరాళాల వినియోగంలో పూర్తి పారదర్శకత ఉండాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రతి నెల ఆర్థిక నివేదికను కమిటీ ముందు ఉంచి సమీక్షించాలని సూచించారు. అలాగే ప్రతి నెల కమిటీ సమావేశం నిర్వహించి అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షిస్తూ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

# చిన్న మల్లారెడ్డిలో ప్రత్యేక గ్రామసభ నిర్వహణ

**రోడ్డు విస్తరణకు ప్రజల సహకారం అవసరం**
**ఆర్ అండ్ బి ఏఈ**
**గ్రామ భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి**
**ఎస్సై రంజిత్**
**500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం**





**కామారెడ్డి రూరల్, మే 7 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం ప్రత్యేక గ్రామసభ సమావేశం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ శ్రీమతి భీమయ్యల లక్ష్మీరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి దేవునిపల్లి ఎస్సై రంజిత్, రోడ్లు భవనాల శాఖ (ఆర్ అండ్ బి) ఏఈ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామాభివృద్ధి, రహదారి విస్తరణ, గ్రామ భద్రత తదితర అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఆర్ అండ్ బి ఏఈ మాట్లాడుతూ, గ్రామంలో నూతనంగా నిర్మించబడుతున్న ఆర్ అండ్ బి రోడ్డుకు ఇరువైపులా నిర్మాణాలు చేపట్టే వారు రోడ్డు మధ్యభాగం నుంచి కనీసం 30 అడుగుల స్థలం వదిలి భవనాలు నిర్మించుకోవాలని సూచించారు. భవిష్యత్‌లో రహదారి విస్తరణ, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ చర్యలు తీసుకోవాలని గ్రామసభలో ప్రజలకు వివరించారు.
దేవునిపల్లి ఎస్సై రంజిత్ మాట్లాడుతూ, గ్రామంలో శాంతిభద్రతలు కాపాడేందుకు ప్రతి వీధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా గ్రామాల్లో నేర నియంత్రణ సులభమవుతుందని, యువత సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామ ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి భద్రతా వ్యవస్థ బలోపేతానికి ముందుకు రావాలని కోరారు. అనంతరం గ్రామంలోని బాలికల మరియు బాలుర పాఠశాలల్లో 10వ తరగతి పరీక్షల్లో 500కు పైగా మార్కులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులను ఘనంగా అభినందించి జ్ఞాపికలు అందజేశారు. విద్యార్థుల కృషిని కొనియాడుతూ, భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని అతిథులు ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కమ్మరి స్వప్న, వార్డు సభ్యులు కస్తూరి నడిపిన నరసింహులు, ఏలూరు బాలమణి, బోలిగడ్డ గోపాల్, బుల్లిగడ్డ కృష్ణ, గుండ్లపల్లి రజిత, హనుమంతు, ప్రవీణ్ రావు, ఆసం శ్రీనివాస్, వడ్ల చంద్రకాంత్, కమ్మరి స్వామి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గ్రామ మాజీ సర్పంచులు ఆనందరావు, రామగౌడ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై గ్రామాభివృద్ధికి తమ సహకారం అందించాలని ప్రతిజ్ఞ చేశారు.

# జనగణనపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం

**పిస్కుల్ గుట్ట తండాలో ప్రత్యేక సదస్సు-తహసీల్దార్ రేణుక చౌహాన్**

గాంధారి, మే 07 (ప్రజాజ్యోతి) జనగణన ప్రక్రియపై ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని గాంధారి తహశీల్దార్ రేణుక చౌహాన్ సూచించారు. మండలంలోని పిస్కుల్ గుట్ట తండాలో గురువారం జనగణనపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కుటుంబం తమ వివరాలను మొబైల్ ఫోన్ ద్వారా సులభంగా నమోదు చేసుకునే విధంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. జనగణనలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, ఖచ్చితమైన గణాంకాల సేకరణకు సహకరించాలని కోరారు. గ్రామంలో జనగణన ప్రక్రియను పూర్తిచేసినట్లు తెలిపారు.మొబైల్ ద్వారా కుటుంబ వివరాల నమోదు విధానం, అవసరమైన సమాచారం, నమోదు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్థులకు అధికారులు అవగాహన కల్పించారు. గ్రామస్థులు అడిగిన పలు సందేహాలను అధికారులు నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్, సర్పంచ్ రేనాబాయ్-రాములు,




ఉపసర్పంచ్ రాందాస్, పంచాయతీ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# టెక్రియాల్‌లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

**పేదల సొంతింటి కలలను నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం షబ్బీర్ అలీ**
**సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పాలన**
**లబ్ధిదారుల ఆనందం**





**కామారెడ్డి, రూరల్ మే 7 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి పట్టణ పరిధిలోని టెక్రియాల్‌లో నిర్మించిన ఇంద్రమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించబడింది. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహప్రవేశం చేసిన లబ్ధిదారులను అభినందించి వారికి వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య సాగింది.
ఈ సందర్భంగా మాట్లాడిన షబ్బీర్ అలీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా సొంతిల్లు లేక అద్దె ఇళ్లలో జీవనం సాగిస్తున్న నిరుపేద కుటుంబాలకు ఇంద్రమ్మ ఇళ్ల పథకం ద్వారా గౌరవప్రదమైన జీవితం అందుతోందన్నారు. “ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి భద్రత, ఆత్మగౌరవానికి ప్రతీక. ఆ గౌరవాన్ని ప్రతి పేద కుటుంబానికి అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది” అని స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల అభ్యున్నతి కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలు అవుతున్నాయని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల మంజూరు ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేని కుటుంబాల జీవితాల్లో వెలుగు నింపుతున్నామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి దశలవారీగా ఇళ్లు అందిస్తూ సొంతింటి కలలను నిజం చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ గృహ నిర్మాణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం, రైతు భరోసా, ఉచిత విద్యుత్, గృహ వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత కరెంట్, రూ.500కే గ్యాస్ సిలిండర్, యువతకు ఉపాధి అవకాశాల వంటి పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని చెప్పారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా ప్రతి హామీని అమలు చేస్తున్నామని, పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగంగా కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ మాజీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఐరేని సందీప్, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమా శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు పండ్ల రాజు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ ఇలియాస్, గంప ప్రసాద్, పాత దివ్య, రవి పాటిల్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, మహిళా నాయకులు, యువజన విభాగ ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రైతులకు ఊరట...గాంధారిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం





**గాంధారి, మే 07 (ప్రజాజ్యోతి)** రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే లక్ష్యంతో గాంధారి మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఘనంగా ప్రారంభించారు. సొసైటీ చైర్మన్ పెద్ద బురి సాయికుమార్ ప్రారంభించి మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి గింజకు సరైన ధర అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా రైతుల నుంచే నేరుగా మొక్కజొన్న కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు.ఈ ఏడాది మొక్కజొన్నకు ప్రభుత్వం క్వింటాలుకు రూ.2,400 మద్దతు ధర ప్రకటించిందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు పారదర్శకంగా చెల్లింపులు జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.అనంతరం ‘ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక’లో భాగంగా నిర్వహించిన సమీక్ష సమావేశంలో మండల వ్యవసాయ అధికారి రాజా లింగం రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.యంత్రలక్ష్మి’ పథకం ద్వారా వ్యవసాయ యంత్రాలపై డీబీటీ విధానంలో అందిస్తున్న సబ్సిడీల వివరాలు తెలిపారు. పీఎం కుసుమ్ పథకం కింద సోలార్ పంప్ సెట్లు, సోలార్ విద్యుత్ వ్యవస్థల వల్ల విద్యుత్ ఆదా సాధ్యమవుతుందని వివరించారు.అదేవిధంగా ఎరువుల బుకింగ్ యాప్ వినియోగం, మొబైల్ నంబర్ అప్‌డేషన్, నానో యూరియా, నానో డీఏపీ వాడకం ప్రయోజనాలపై రైతులకు సూచనలు చేశారు. భూసారాన్ని పరిరక్షించేందుకు సేంద్రియ సాగు, ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈలు, మండల ఏఈఓలు, పీఏసీఎస్ వైస్ చైర్మన్, పి ఏ సి ఎస్ డైరెక్టర్లు, గాంధారి సర్పంచ్ మమ్మాయి రేణుక-సంజీవ్ యాదవ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## “పేదల పండుగకు పునాది 31 మందికి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ”



**బీర్కూర్, ప్రజా జ్యోతి,** మే 7 బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తన నివాసంలో బీర్కూరు మండలానికి చెందిన 31 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ........, పేద కుటుంబాల ఆడపడుచుల పెళ్లిళ్లకు ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకాల ద్వారా అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను అధిగమించి సంతోషంగా తమ పిల్లల వివాహాలు జరుపుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి అథ్లెటిక్స్ లో సాయి చెల్సియా రాథోడ్ కు బంగారు పతకం




**గాంధారి, మే 07 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో గాంధారి మండలానికి చెందిన క్రీడాకారిణి సాయి చెల్సియా రాథోడ్ బంగారు పతకం సాధించి ప్రతిభ చాటింది. మండలంలోని సోమారం తాండాకు చెందిన ఆమె 60 మీటర్ల పరుగు పందెంలో విజేతగా నిలిచినట్లు ఆమె తండ్రి, వాలీబాల్ కోచ్ లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు.జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ క్రీడామైదానంలో గురువారం నిర్వహించిన పోటీల్లో సాయి చెల్సియా రాథోడ్ కేవలం 10 సెకన్లలో పరుగును పూర్తి చేసి ప్రథమ స్థానం దక్కించుకుంది. ఆమె ప్రతిభకు క్రీడాభిమానులు, స్థానికులు అభినందనలు తెలిపారు.విజేతకు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ పేట, జిల్లా ప్రధాన కార్యదర్శి మధుసూదన్ బహుమతులు అందజేసి అభినందించారు.

## మేడిపల్లి వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన డీఆర్‌డీఓ సురేందర్



**గాంధారి, మే 07 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని మేడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని గురువారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి (డీఆర్‌డీఓ) సురేందర్ సందర్శించి పరిశీలించారు. ఈ విషయాన్ని మండల తహసీల్దార్ రేణుక చౌహాన్ తెలిపారు.ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా నిర్వహించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీఓ అధికారులను ఆదేశించారు. తూకంలో తేడాలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అలాగే తాగునీరు, గన్నీ బ్యాగుల లభ్యత, రవాణా సదుపాయాలు వంటి మౌలిక వసతులపై అధికారులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు సకాలంలో సేవలు అందించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఏపీఎం ప్రసన్న కుమార్, రెవెన్యూ సిబ్బంది, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

# తిమ్మకపల్లి గ్రామంలో ఆధునిక భద్రతా వ్యవస్థకు శ్రీకారం

నూతనంగా ఏర్పాటు చేసిన 8 సీసీ కెమెరాలను ప్రారంభించిన డీఎస్పీ మధుసూదన్

గ్రామంలో సోలార్ లైట్లు ఏర్పాటు -- అభివృద్ధి, భద్రతలోముందంజ

ఆన్‌లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు



**కామారెడ్డి రూరల్, మే 6 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి మండలం తిమ్మకపల్లి గ్రామంలో గ్రామ భద్రతను మరింత పటిష్ఠం చేయాలనే లక్ష్యంతో నూతనంగా ఏర్పాటు చేసిన 8 సీసీ కెమెరాలను కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ ప్రారంభించారు. అలాగే గ్రామ ప్రజల సౌకర్యార్థం ప్రధాన వీధులు, కూడళ్లలో సోలార్ లైట్లను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చర్యలతో గ్రామంలో భద్రతా ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు రాత్రివేళల్లో వెలుగు సదుపాయం పెరిగి ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా డీఎస్పీ మధుసూదన్ మాట్లాడుతూ, గ్రామ భద్రత మరియు అభివృద్ధిలో సాంకేతిక పరిజ్ఞాన వినియోగం కీలకమని పేర్కొన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా గ్రామ పరిసరాల్లో జరిగే ప్రతి కదలికపై నిఘా ఉంచడం సులభమవుతుందని, దొంగతనాలు, గొడవలు, ఇతర అసాంఘిక చర్యలను అరికట్టడంలో ఇవి ఎంతో ఉపయుక్తమని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామ భద్రతా చర్యలు చేపట్టడం అభినందనీయమని, ఇతర గ్రామాలకు ఇది ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సోలార్ లైట్లు పర్యావరణహితంగా ఉండటమే కాకుండా విద్యుత్ ఖర్చును తగ్గిస్తూ గ్రామ అభివృద్ధికి దోహదపడతాయని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా రాత్రివేళల్లో వీధుల్లో వెలుతురు పెరగడం వల్ల ప్రజల రాకపోకలు సులభమవడంతో పాటు భద్రతాభావం మరింత బలపడిందని గ్రామస్తులు తెలిపారు. అనంతరం నిర్వహించిన సైబర్ అవేర్‌నెస్ కార్యక్రమంలో డీఎస్పీ మధుసూదన్ ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. రోజురోజుకూ పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ కాల్స్, బ్యాంక్ ఓటీపీ మోసాలు, లింక్ స్కామ్స్ వంటి ఘటనల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. తెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంక్ వివరాలు, ఓటీపీ కోరినా ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వవద్దని సూచించారు. సోషల్ మీడియా, డిజిటల్ లావాదేవీలలో జాగ్రత్తలు పాటించాలని, మోసపోతే వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రూరల్ సీఐ, ఎస్ఐ రంజిత్, కామారెడ్డి మండలం ఎంపీడీఓ హేబ్సిబ రాణి, ఎంపీఓ త్రివేధ్, గ్రామ సర్పంచ్ గుర్రపు లక్ష్మి, ఉపసర్పంచ్ గొర్రె పరమేశ్వర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలు, సోలార్ లైట్ల ఏర్పాటు ద్వారా భద్రతా వాతావరణం మెరుగుపడిందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని ప్రజా భద్రతా మరియు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని గ్రామ పెద్దలు కోరారు.

# తిమ్మకపల్లి గ్రామంలో ఆధునిక భద్రతా వ్యవస్థకు శ్రీకారం

నూతనంగా ఏర్పాటు చేసిన 8 సీసీ కెమెరాలను ప్రారంభించిన డీఎస్పీ మధుసూదన్

గ్రామంలో సోలార్ లైట్లు ఏర్పాటు అభివృద్ధి, భద్రతలోముందంజ

ఆన్‌లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనల



**కామారెడ్డి రూరల్, మే 7 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి మండలం తిమ్మకపల్లి గ్రామంలో గ్రామ భద్రతను మరింత పటిష్ఠం చేయాలనే లక్ష్యంతో నూతనంగా ఏర్పాటు చేసిన 8 సీసీ కెమెరాలను కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ ప్రారంభించారు. అలాగే గ్రామ ప్రజల సౌకర్యార్థం ప్రధాన వీధులు, కూడళ్లలో సోలార్ లైట్లను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చర్యలతో గ్రామంలో భద్రతా ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు రాత్రివేళల్లో వెలుగు సదుపాయం పెరిగి ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా డీఎస్పీ మధుసూదన్ మాట్లాడుతూ, గ్రామ భద్రత మరియు అభివృద్ధిలో సాంకేతిక పరిజ్ఞాన వినియోగం కీలకమని పేర్కొన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా గ్రామ పరిసరాల్లో జరిగే ప్రతి కదలికపై నిఘా ఉంచడం సులభమవుతుందని, దొంగతనాలు, గొడవలు, ఇతర అసాంఘిక చర్యలను అరికట్టడంలో ఇవి ఎంతో ఉపయుక్తమని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామ భద్రతా చర్యలు చేపట్టడం అభినందనీయమని, ఇతర గ్రామాలకు ఇది ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సోలార్ లైట్లు పర్యావరణహితంగా ఉండటమే కాకుండా విద్యుత్ ఖర్చును తగ్గిస్తూ గ్రామ అభివృద్ధికి దోహదపడతాయని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా రాత్రివేళల్లో వీధుల్లో వెలుతురు పెరగడం వల్ల ప్రజల రాకపోకలు సులభమవడంతో పాటు భద్రతాభావం మరింత బలపడిందని గ్రామస్తులు తెలిపారు. అనంతరం నిర్వహించిన సైబర్ అవేర్‌నెస్ కార్యక్రమంలో డీఎస్పీ మధుసూదన్ ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. రోజురోజుకూ పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ కాల్స్, బ్యాంక్ ఓటీపీ మోసాలు, లింక్ స్కామ్స్ వంటి ఘటనల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. తెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంక్ వివరాలు, ఓటీపీ కోరినా ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వవద్దని సూచించారు. సోషల్ మీడియా, డిజిటల్ లావాదేవీలలో జాగ్రత్తలు పాటించాలని, మోసపోతే వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రూరల్ సీఐ, ఎస్ఐ రంజిత్, కామారెడ్డి మండలం ఎంపీడీఓ హేబ్సిబ రాణి, ఎంపీఓ త్రివేధ్, గ్రామ సర్పంచ్ గుర్రపు లక్ష్మి, ఉపసర్పంచ్ గొర్రె పరమేశ్వర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలు, సోలార్ లైట్ల ఏర్పాటు ద్వారా భద్రతా వాతావరణం మెరుగుపడిందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని ప్రజా భద్రతా మరియు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని గ్రామ పెద్దలు కోరారు.

# బీడీ కార్మికులకు శుభవార్త

బీడీ చర్చలు సఫలం

కూలి రేట్లు, వేతనాల పెంపుపై ఒప్పందం

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ రమ వెల్లడి





**/కామారెడ్డి, రూరల్ మే 7 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర వ్యాప్తంగా బీడీ కార్మికులకు ఊరటనిచ్చే విధంగా బీడీ కార్మిక సంఘాలు మరియు నిజాంబాద్ బీడీ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ మధ్య జరిగిన కీలక చర్చలు విజయవంతమయ్యాయి. హైదరాబాద్‌లోని స్వాగత్ గ్రాండ్ హోటల్‌లో గురువారం నిర్వహించిన ఈ చర్చల్లో బీడీ కార్మికులు, ప్యాకింగ్ కార్మికులు, బట్టి మరియు చాటన్ కార్మికుల కూలి రేట్లు, వేతనాల పెంపుపై పరస్పర ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా బీడీ ⊂ సిగార్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ రమ మాట్లాడుతూ, ప్రస్తుతం వెయ్యి బీడీలకు చెల్లిస్తున్న కూలి రేటుపై అదనంగా రూ.6 పెంచేందుకు యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. గతంలో వెయ్యి బీడీలకు అందుతున్న రూ.268.31 పైసల కూలికి అదనంగా పెంపు వర్తించడంతో ఇకపై మొత్తం రూ.275.22 పైసలు కార్మికులకు లభించనున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా ప్యాకింగ్ కార్మికులకు నెలకు రూ.4500 పెంపు, నెలవేతనాలు పొందే ఇతర కార్మికులకు రూ.2200 చొప్పున వేతనాలు పెంచేలా ఒప్పందం కుదిరినట్లు వెల్లడించారు. ఈ కొత్త ఒప్పందం 2026 మే 1 నుంచి 2028 ఏప్రిల్ 30 వరకు రెండు సంవత్సరాలపాటు అమల్లో ఉండనుంది. చాలాకాలంగా కూలి రేట్ల పెంపు కోసం పోరాడుతున్న బీడీ కార్మికులకు ఈ నిర్ణయం కొంత ఊరటనిస్తుందని కార్మిక సంఘాల నాయకులు అభిప్రాయపడ్డారు. పెరుగుతున్న జీవన వ్యయాల నేపథ్యంలో ఈ వేతనాల పెంపు కార్మిక కుటుంబాలకు ఆర్థికంగా తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ చర్చల్లో యజమానుల తరపున నిజాంబాద్ బీడీ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు హితేంద్ర ఉపాధ్యాయ, జనరల్ సెక్రటరీ ధర్మేంద్ర గాంధీ, రష్మికాంత్ పటేల్ పాల్గొన్నారు. కార్మిక సంఘాల తరపున బీడీ ⊂ సిగార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గోపాలస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ రమతో పాటు వివిధ కార్మిక సంఘాల నాయకులు హాజరయ్యారు.

## హామీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది : డీసీసీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి



**(నందిపేట్ ప్రజాజ్యోతి)** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన రైతు డిక్లరేషన్ హామీలను దశలవారీగా అమలు చేస్తున్నామని డీసీసీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి అన్నారు. నందిపేట్ మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి గురువారం సందర్శించారు. రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు విధానంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా నగేష్ రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలను అమలు చేస్తూ రైతులకు అండగా నిలుస్తున్నామని చెప్పారు. రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని, అలాగే కొత్త తెల్ల రేషన్ కార్డులు జారీ చేసి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్ కుమార్ రెడ్డి, సర్పంచ్ సిలిండర్ లింగం, సొసైటీ చైర్మన్ మీసాల సుదర్శన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మంద మహిపాల్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఇస్రోజీవాడిలో భక్తిశ్రద్ధల మధ్య జోగు ఎత్తు కార్యక్రమం ముగింపు

గడకి శిఖరం అందజేసినదేవోవల్ల రమేష్

శ్రీ రేణుక ఎల్లమ్మ 20వ వార్షికోత్సవ వేడుకల్లో మూడో రోజు ప్రత్యేక పూజలు



**కామారెడ్డి రూరల్ మే 7 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ 20వ వార్షికోత్సవ మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం మూడవ రోజు నిర్వహించిన జోగు ఎత్తు కార్యక్రమం ఘనంగా ముగిసింది. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవుళ్ల రమేష్ మరియు వారి కుటుంబ సభ్యులు గడకి శిఖరం అందజేసి తమ భక్తిని చాటుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోగా, డప్పు వాయిద్యాలు, మంగళహారతులతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, చిందం మల్లేష్ ఉప సర్పంచ్, సిద్ధం స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు కంచర్ల లక్ష్మణ్ ఉపాధ్యక్షులు కదారి రాజమల్లు క్యాషియర్ కనుకంటి సాయిలు సభ్యులు, గుడి అర్చకులు సాయి గౌడ్ రామ గౌడ్, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఉత్సవాలను పురస్కరించుకుని గ్రామంలో పండుగ వాతావరణం కనిపించింది. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి ఏడాది నిర్వహించే ఈ ఉత్సవాలు గ్రామ ఐక్యతకు, ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## రాఘవపూర్‌లో చలివేంద్రం ఏర్పాటు సర్పంచ్ ఎడ్ల వీనిల నరేష్

ఎండల తీవ్రతలో ప్రజలకు చల్లని తాగునీటి సౌకర్యం




**కామారెడ్డి, రూరల్ మే 7 (ప్రజాజ్యోతి):** ఎండాకాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని కామారెడ్డి మండలం రాఘవపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన చల్లని తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనిల ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎడ్ల వీనిల మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడకుండా తాగునీటి సౌకర్యం కల్పించడం గ్రామ పంచాయతీ బాధ్యత అని తెలిపారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ సెక్రెటరీ మాధవి లత మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు పరిశుభ్రమైన నీటిని వినియోగించాలని సూచించారు. ఎండల ప్రభావం అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువకులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ గ్రామ పంచాయతీకి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ...



**రుద్రూర్, మే 7 (ప్రజా జ్యోతి) :** వేసవి తీవ్రత అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో రుద్రూర్ మండలంలోని అంబం(ఆర్) గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న ఉపాధి కూలీలకు గ్రామ సర్పంచ్ కుర్లెపు గంగాధర్ గురువారం పని ప్రదేశంలో పనులు చేస్తున్నా కూలీలకు మజ్జిగ అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఉపాధి కూలీలు ఎంతో కష్టపడి ఎండలో ఉపాధి పనులు చేస్తున్నారని వారి దహర్తిని తీర్చడానికి, వడదెబ్బ బారిన పడకుండా పని ప్రదేశంలో కూలీలకు ఉపశమనం కలిగించేందుకు తాము వారికి మజ్జిగను అందజేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రేపల్లి సాయి ప్రసాద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నందిపేట్ లో భారీ వర్షం..

ఆందోళనలో రైతులు



(నందిపేట్ ప్రజా జ్యోతి)నందిపేట్‌లో గురువారం సాయంత్రం ఒక్కసారిగా కుండపోత వర్షం కురిసింది. భారీ వానతో ప్రధాన రహదారులు పూర్తిగా జలమయం అయ్యాయి. రహదారులపై వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు హెడ్‌లైట్లు ఆన్ చేసి నెమ్మదిగా ప్రయాణించారు. పలుచోట్ల ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గత కొన్ని రోజులుగా మండుతున్న ఎండలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఈ వర్షం కొంత ఉపశమనం కలిగించింది. అయితే రైతులు ఆరబెట్టిన ధాన్యం వర్షానికి తడిసిపోవడంతో తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షం కారణంగా పంట నష్టపోయే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు.

# మత సామరస్యానికి ప్రతీకగా ఇస్రోజీవాడిలో శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణ ఏర్పాట్లు మహోత్సవాలు

**కులమతాలకు అతీతంగా ఉత్సవాల్లో పాల్గొన్న ముస్లిం సోదరుడు**

**మూడవ వార్డ్ సభ్యుడు షేక్ అజిత్**

**గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ ఉప సర్పంచ్ సిద్ధం స్వామి ఆధ్వర్యంలో**

**గ్రామ ఐక్యతకు నిదర్శనంగా నిలిచిన 20వ వార్షికోత్సవ వేడుకలు**

**కామారెడ్డి రూరల్ మే 7 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ -- జమదగ్ని కళ్యాణ మహోత్సవాల 20వ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. గ్రామ దేవత శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆశీస్సులతో జరుగుతున్న ఈ మహోత్సవాలు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపుతున్నాయి. మూడో రోజు నిర్వహించిన కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకోగా, గ్రామంలో మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన సంఘటన అందరి ప్రశంసలను అందుకుంది. ఉత్సవాల్లో భాగంగా కులమత భేదాలు లేకుండా ముస్లిం సోదరులు కూడా స్వచ్ఛందంగా పాల్గొని ఏర్పాట్లలో సేవలు అందించడం గ్రామ ప్రజలను ఆనందానికి గురి చేసింది. హిందూ, ముస్లిం సోదరులు కలిసి ఒకే వేదికపై అమ్మవారి ఉత్సవాలను నిర్వహించడం గ్రామ ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది. "మతాలు వేరైనా మనుషులందరం ఒక్కటే" అనే సందేశాన్ని ఇస్రోజీవాడి గ్రామ ప్రజలు తమ ఆచరణ ద్వారా చాటిచెప్పారని పలువురు అభిప్రాయపడ్డారు. మూడవ వార్డు సభ్యులు షేక్ అజిత్ ఆధ్వర్యంలో ముస్లిం యువకులు ఉత్సవ ఏర్పాట్లలో చురుకుగా పాల్గొన్నారు. భక్తులకు తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, కార్యక్రమ నిర్వహణలో సహకారం అందిస్తూ గ్రామ సేవలో భాగమయ్యారు. గ్రామంలో శాంతి, సామరస్యాలు నెలకొని ఉండాలని కోరుతూ వారు అమ్మవారిని ప్రార్థించారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ, ఇస్రోజీవాడి గ్రామం ఎప్పటినుంచో మత సామరస్యానికి నిలయమని అన్నారు. గ్రామంలో జరిగే ప్రతి ఆధ్యాత్మిక కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు కలిసి పాల్గొనడం ఆనందకరమని తెలిపారు. గ్రామ అభివృద్ధి, గ్రామ ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉప సర్పంచ్ సిద్ధం స్వామి మాట్లాడుతూ, శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణ మహోత్సవాలు గ్రామ ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. యువత సంప్రదాయాలను కాపాడుతూ సామరస్య భావనతో ముందుకు సాగాలని సూచించారు. మహోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు, హారతులు, భజనలు, సాంప్రదాయ ఆచారాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు బోనాలు సమర్పించగా, యువకులు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



ఆలయ ప్రాంగణం విద్యుత్ దీపాలతో అలంకరించబడగా గ్రామమంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్, ఉప సర్పంచ్ సిద్ధం స్వామి, మూడవ వార్డు సభ్యులు షేక్ అజిత్, గ్రామ పాలకవర్గ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, బలమల్లు కొత్త రాజు మదనీ నవీన్ మాహిళలు, యువకులు, ఆలయ అర్చకులు, భక్తులు మరియు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఇస్రోజీవాడిలో నిర్వహిస్తున్న ఈ మహోత్సవాలు కేవలం ఆధ్యాత్మిక వేడుకలుగానే కాకుండా మత సామరస్యానికి, గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తూ పరిసర గ్రామాలకు ఆదర్శంగా మారాయి.

# సోలార్ విద్యుత్ వినియోగంతో రైతులకు లాభాలు

**క్యాసంపల్లి రైతు వేదికలో అవగాహన సదస్సు**

**వ్యవసాయ రంగంలో సౌరశక్తి వినియోగాన్ని పెంచాలని విద్యుత్ అధికారుల పిలుపు**

**కామారెడ్డి రూరల్, మే 7 (ప్రజాజ్యోతి):** పర్యావరణ పరిరక్షణతో పాటు వ్యవసాయ ఖర్చులను తగ్గించేందుకు సోలార్ విద్యుత్ వినియోగం అత్యంత అవసరమని విద్యుత్ శాఖ అధికారులు పేర్కొన్నారు. కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలోని రైతు వేదికలో రైతులకు సోలార్ విద్యుత్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు సౌరశక్తి వినియోగం, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలు, సోలార్ మోటార్ల ఏర్పాటు విధానం, విద్యుత్ ఆదా మార్గాలు తదితర అంశాలపై సమగ్రంగా వివరించారు. ప్రస్తుతం పెరుగుతున్న విద్యుత్ వినియోగం, సాగు ఖర్చులు రైతులకు భారంగా మారుతున్న నేపథ్యంలో సోలార్ విద్యుత్ వినియోగం ద్వారా రైతులు దీర్ఘకాలిక లాభాలు పొందవచ్చని అధికారులు తెలిపారు. వ్యవసాయ బావులకు సోలార్ మోటార్లు ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ బిల్లుల భారం తగ్గడమే కాకుండా నిరంతర విద్యుత్ సరఫరా సమస్య కూడా తగ్గుతుందని వివరించారు. అదేవిధంగా సౌరశక్తి వినియోగం వల్ల కాలుష్యం తగ్గి పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులకు సోలార్ ప్యానెల్‌ల ఏర్పాటు విధానం, నిర్వహణ, బ్యాటరీల వినియోగం, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నుండి లభించే సబ్సిడీల వివరాలు తెలియజేశారు.



రైతులు సౌరశక్తిని వినియోగించుకోవడం ద్వారా భవిష్యత్తులో వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. రైతులు కూడా కార్యక్రమంపై ఆసక్తి కనబరిచి పలు సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో క్యాసంపల్లి గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ ఏఈ ఓ తేజస్విని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు సాంకేతిక పరిజ్ఞానం చేరువ కావడం అవసరమని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి రైతుల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అదేవిధంగా క్యాసంపల్లి తండా సర్పంచ్ భూక్య శ్రీనివాస్ మాట్లాడుతూ సౌరశక్తి వినియోగంపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు ఆధునిక పద్ధతులను అవలంబిస్తే వ్యవసాయం లాభసాటిగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, క్యాసంపల్లి గ్రామ పాలకవర్గ సభ్యులు, తండా పాలకవర్గ సభ్యులు, రైతులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం రైతుల్లో మంచి స్పందన పొందింది.

# సబ్సిడీ పథకం కింద రైతుకు నాగండ్ల పంపిణీ

**వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం అండగా నిలుస్తోంది**

**కామారెడ్డి రూరల్, మే 7 (ప్రజాజ్యోతి):** రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ సబ్సిడీ పథకాలు గ్రామీణ ప్రాంత రైతులకు ఎంతో ఉపయోగపడుతున్నాయని వ్యవసాయ అధికారులు పేర్కొన్నారు. కామారెడ్డి మండలం క్యాసంపల్లి తండా గ్రామానికి చెందిన రైతు భూక్య హుస్సేన్‌కు ఈరోజు ప్రభుత్వ సబ్సిడీ పథకం కింద ట్రాక్టర్‌కు ఉపయోగించే నాగండ్లను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) తేజస్విని మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ పరికరాలను వినియోగించడం ద్వారా సాగు ఖర్చులు తగ్గడంతో పాటు దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకొని వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.



రైతులకు అవసరమైన వ్యవసాయ యంత్రాలు, పరికరాలను సబ్సిడీపై అందించడం ద్వారా రైతుల ఆర్థిక భారం తగ్గుతుందని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్న, మధ్య తరగతి రైతులకు ఇలాంటి పథకాలు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు. వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ పెరిగితే పనితీరు వేగవంతమై సమయానికి సాగు పనులు పూర్తవుతాయని వివరించారు. క్యాసంపల్లి తండా సర్పంచ్ భూక్య శ్రీనివాస్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు గ్రామీణ రైతులకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తున్నాయని అన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకొని అందుబాటులో ఉన్న సబ్సిడీలను పొందాలని సూచించారు. క్యాసంపల్లి గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ మాట్లాడుతూ రైతు బలపడితేనే గ్రామ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు గ్రామీణాభివృద్ధికి దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, రైతులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. రైతు భూక్య హుస్సేన్ ప్రభుత్వం అందించిన సబ్సిడీ సహాయంపై ఆనందం వ్యక్తం చేస్తూ అధికారులకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బోధన్ నియోజకవర్గం లోని రైతు వేదిక లో, ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

**ప్రజా జ్యోతి బోధన్. మే. 7.. నిజాంబాద్** జిల్లా బోధన్ నియోజకవర్గ పరిధిలోని రైతు వేదిక మరియు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వ్యవసాయ క్షేత్రాలు సౌర విద్యుత్ కేంద్రాలు రైతు వారం వ్యవసాయ క్షేత్రాలు, సౌర విద్యుత్ కేంద్రాలు, కార్యక్రమం (విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో)లో రైతులకు అవగాహనా, విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవాలిసిన జాగ్రత్తల గురించి ,విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో కే. నగేష్ కుమార్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్, బోధన్ గారు మాట్లాడుతూ :సోలార్ పథకాలు స్కీం లో భాగంగా రైతులు బంజరు భూములలో సౌర విద్యుత్ ప్లాంట్ లను ఏర్పాటు చేసుకొని, ఉత్పత్తి అయిన విద్యుత్ ను డిస్కమ్ లకు విక్రయించడం వల్ల అదనపు ఆదాయము పొందవచ్చని తెలిపారు ,రైతులు 0.5 మెగా వాట్స్ నుండి 2 మెగా వాట్స్ వరకు పై సౌర విద్యుత్ ప్లాంట్ లను ఏర్పాటు చేసుకోవచ్చు. తద్వారా సంవత్సరానికి సుమారు 50 లక్షల నుండి కోటి రూపాయల వరకు సంపాదించవచ్చు. అలాగే పీఎం. స్కీం లో భాగంగా రైతులు తమ వ్యవసాయ పంప్ సెట్లను 7.5 కిలో వాట్స్ సౌర శక్తి



ప్యానెల్ ను ఏర్పాటు చేసుకొని, తమకు కావాలిసిన విద్యుత్ ను తామే ఉత్పత్తి చేసుకొని, మిగిలిన విద్యుత్ ను గ్రిడ్ కి సరఫరా చేసి అదనపు ఆదాయము దాదాపు 20,000 సంవత్సరానికి పొందగలరు అలాగే గృహలలో రూఫ్ టాప్ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకొని విద్యుత్ బిల్లులు తగ్గించుకోవచ్చు. వ్యవసాయానికి సంబంధించిన విద్యుత్ సేవలపై, సర్వీస్ లైన్ చార్జెస్ పై, అవగాహన కల్పించబడినది. అలాగే జీరో ఆక్సిడెంట్ లక్ష్యముగా అందరూ రైతులు, విద్యుత్ వినియోగదారులు విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్త లు తీసుకోవాలని, నాణ్యమైన పరికారాలు వాడాలని, ఇంట్లో, మోటార్ ల వద్ద తప్పనిసరిగా ఎర్థింగ్ ఏర్పాటు చేసుకొని విద్యుత్ ప్రమాదాలు నివరించాలని కోరారు. విద్యుత్ సమస్యలు ఉంటే 1912 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలపాలని కోరారు. ఈ సమావేశం లో తిరుమల ప్రసాద్, జె డి ఏ నాయిని కృష్ణ, ఏ ఈ, బోధన్ టౌన్ 1 గారు, మారుతీ, బోధన్ రూరల్ గారు వ్యవసాయ అధికారులు, విద్యుత్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ గా శరత్ రెడ్డి ని ఎన్నుకున్నారు....



**ప్రజా జ్యోతి బోధన్. మే 7..** బోధన మున్సిపల్ కౌన్సిల్లో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ తూము శరత్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు డిసిసి అధ్యక్షులు కే నాగేష్ రెడ్డి వెల్లడించారు. పోతన పట్టణ అధ్యక్షుడు పాషా మొయినుద్దీన్ కౌన్సిలర్ శరత్ రెడ్డి కౌన్సిలర్లు కలిసి. మున్సిపల్ కమిషనర్ కృష్ణ యాదవ్ కు అధికారిక లేక అందజేశారు ఈ కార్యక్రమంలో అంకుదాము రవి రామరాజు జహీర్ హనీష్ డబ్బు ఇమ్రాన్ శ్రీకాంత్ సత్యం తదితరులు పాల్గొన్నారు

## సిరికొండ లో ఎస్సీ కార్పొరేషన్ లోన్ లపై బ్యాంకు మేనేజర్లతో సమావేశం



**సిరికొండ ( ప్రజా జ్యోతి )మే 7** సిరికొండ మండలం లోని ఎంపీడీవో ఆఫీస్ కార్యాలయంలో ఎంపీడీవో కే మనోహర్ రెడ్డి, తాసిల్దార్ రవీందర్ రావు ఎస్సీ కార్పొరేషన్ అధికారి రాహుల్ ఆధ్వర్యంలో ఎస్సీ కార్పొరేషన్ లోన్లపై మేనేజర్లతో సమావేశం నిర్వహించారు సిరికొండ మండలంలో ఎస్సీ కార్పొరేషన్ లోన్ దరఖాస్తు చేసుకున్నవారు 87 మంది దరఖాస్తులు చేసుకున్నారని కానీ మండలంలో 12 యూనిట్లు మాత్రమే ఉన్నాయని తెలిపారు నాలుగు బ్యాంకులకు సంబంధించిన మేనేజర్లకు దరఖాస్తులు అందజేసి సిబిల్ స్కోర్ ఆధారంగా అర్హులను ఎంపిక చేసి లోన్లు మంజూరు చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏపీఎం సువర్ణ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో



**ప్రజా జ్యోతి, ఏర్గట్ల:** మండల కేంద్రం ఏర్గట్ల గ్రామపంచాయతీ పరిధిలో ముసలమ్మ కుంట ప్రాంతంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఏర్గట్ల మండల ఎంపీడీవో వెంకటేశ్వర్లు పరిశీలించారు. పనులు జరుగుతున్న విధానాన్ని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలను, మేట్ లను అడిగి తెలుసుకున్నారు. పనులు జరిగే ప్రాంతంలో కచ్చితంగా ఫస్ట్ ఎయిడ్ కిట్, మంచినీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను ఉంచాలని గ్రామపంచాయతీ సిబ్బందిని, ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. ఉపాధి హామీ పనులను ఉదయం 7:00 నుంచి 10 గంటల వరకు చేయాలని తద్వారా ఎండ నుండి రక్షణ పొందాలని సూచించారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పనికి హాజరుకావాలని లేనిచో జాబ్ కార్డు తొలగించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోఆయన వెంట గ్రామపంచాయతీ సిబ్బంది, ఉపాధి సిబ్బంది కూలీలు, మేట్లు పాల్గొన్నారు

## లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ విద్యార్థినికి ఘనంగా సన్మానించారు



బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ తెలంగాణ-

**ప్రజా జ్యోతి,బాల్కొండ మే 7** 2025-26 పదవ తరగతి ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే మెండోరా మండలం వెల్గటూర్ గ్రామంలోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్,పదవ తరగతి విద్యార్తిని,విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పాఠశాల విద్యార్థిని మహిత 572 మార్కులు సాధించి ఆర్మూర్ డివిజన్ స్థాయిలో 3వ ర్యాంక్ సాధించింది.ఇందులో భాగంగా బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ తెలంగాణ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు షఫీ లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ విద్యార్థిని మహిత ను ఘనంగా సన్మానించారు.భవిష్యత్తులో ఇంకా ఇలాంటి విజయాలు సాధించాలని అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ అజ్మత్ పాష మాట్లాడుతూ మా పాఠశాల పదవ తరగతి ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే ఇంతటి గొప్ప విజయాన్ని సాధించినందుకు చాలా గర్వంగా ఉందని అన్నారు.మునుముందు ఇంకా శ్రమించి ఇలాంటి విజయాలు సాధిస్తామని దీమా వ్యక్తం చేసారు.పాఠశాల విద్యార్థిని మహిత ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,మరియు ఉపాద్యా యులందరు అభినందించారు.

డిమాండ్ చేస్తున్నాం అన్నారు.ఇలాంటి దాడులు ఆపకపోతే... ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.

# స్వీయ జనగణన ఉద్యోగులు,ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## బాల్కొండ చార్జ్ ఆఫీసర్ శ్రీనివాస్



**ప్రజా జ్యోతి, బాల్కొండ, మే 7** కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారంగా జనగణన 2027 ను స్వీయ గణనతో ఏప్రిల్ 26 నుంచి ప్రారంభించామని మొదటి విడతగా స్వీయ గణన, రెండో విడతగా ఇండ్ల వారీ గణన ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ప్రజల సౌకర్యార్థం ప్రవేశపెట్టిన స్వీయ గణన విధానాన్ని ప్రతి ఒకరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గురువారం మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో లోని సమావేశ మందిరంలో ఆయన మండల స్థాయి అధికారులతో,ఇతర అన్ని శాఖల వారితో ,సమావేశం నిర్వహించారు.ఈకార్యక్రమంలో అడిషనల్ చార్జ్ ఆఫీసర్ మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మ రాష్ట్రంలో స్వీయ గణన ప్రక్రియ ఏప్రిల్ నెల26 నుంచి మే 10 వరకు నిర్వహిస్తామన్నారు. జనగణనను ప్రభుత్వం రెండు దశల్లో నిర్వహిస్తున్నదని మొదటి విడత మే 11 నుంచి జూన్ 9 వరకు హౌస్ లిస్టింగ్ హౌస్ సెన్సెస్ ఉంటుందని, ఫిబ్రవరి 9, 2027 నుంచి ఫిబ్రవరి 28, 2027 వరకు జనగణన ఉంటుందని తెలిపారు. ముఖ్యమైన స్వీయ గణనలో అందరూ భాగస్వాములు కావాలని, తమ వివరాలను స్వయంగా అధికారిక వెబ్ పోర్టల్ ం౮.ఎవఅంబం.స్త్రశీజ.ఱఅ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు.ఇందులో 34 రకాల ప్రశ్నలు ఉంటాయని అవి కూడా జీవన విధానం, ఆహారపు అలవాట్లు, ఆస్తుల తదితర వివరాలు ఉంటాయని తెలిపారు. కుటుంబ సభ్యుల్లో ఎవరైనా ఒకరు 19 నుంచి 15 నిమిషాల్లో ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చని, నమోదు పూర్తయ్యాక మొబైల్ లేదా ఈమెయిల్‌కు ఒక ఎస్ ఈ ఐడి వస్తుందన్నారు.ఎన్యూమరేటర్ ఇంటికి వచ్చినప్పుడు ఈ ఎస్ ఈ ఐ డి చూపిస్తే ఏలాంటి తప్పుల్లేకుండా సులభంగా నమోదవుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ సంస్థల సిబ్బంది, సాధారణ ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అడిషనల్ చార్జ్ ఆఫీసర్, మండల విద్యాశాఖ అధికారి పిలుపునిచ్చారు.స్వయంగా వివరాలు నమోదు చేయడం వల్ల సమయం ఆదా అవుతుంది.తప్పులు తగ్గుతాయి.కచ్చితమైన సమాచారం లభిస్తుంది. జనగణన ద్వారా సేకరించే సమాచారం ఆధారంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల రూపకల్పన, గ్రామీణ-పట్టణాభివృద్ధి, విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాల ప్రణాళికలు రూపొందించేందుకు వీలుంటుందన్నారు.ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి విజయభాస్కర్ రెడ్డి , మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**జనగణనపై స్పెషల్ ఫోకస్**

యాదాద్రి కలెక్టర్ అనురాగ్ జయంతి

జనగణన- 2027లో భాగంగా స్వీయ గణనపై ప్రతి ఒకరూ దృష్టి సారించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు.శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జన గణనను రెండు విడతలుగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి విడతలో మే 11 నుంచి జూన్ 9వ తేదీ వరకు ఇండ్ల గణన, రెండో విడతలో జనగణన నిర్వహిస్తామని పేరొన్నారు.డిజిటల్ సాంకేతికతను ఉపయోగించి నాణ్యమైన, స్పష్టమైన జాబితా రూపొందించనున్నట్లు తెలిపారు.ఇందుకోసం ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు తగిన శిక్షణను ఇచ్చినట్లు తెలిపారు.స్వీయ గణన నిర్వహణలో భాగంగా ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రముఖ వ్యక్తులు, గ్రామపంచాయతీ సెక్రటరీల ద్వారాఅందరికీ తెలిసే విధంగా విస్తృతత ప్రచారం నిర్వహించాలని సూచించారు. గణన అధికారులు, యువత, స్వయం సహాయక సంఘాల ద్వారా విస్తృతత ప్రచారం చేపట్టనున్నట్లు తెలిపారు., అధికారులు, స్వీయ గణన కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలని నిర్దేశించారు ఏప్రిల్ నెల 26వ తేదీ నుంచి ప్రారంభమైన ఈ ప్రక్రియ మే 10వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో ఫ్ట్రజూం://ంష.ఎవఅంబం.స్త్రశీజ.ఱఅ వెబ్ సైట్ ద్వారా స్వీయ గణన చేసుకోవచ్చని తెలిపారు.- లిబాల్కొండ మండల సెన్సెస్ చార్జ్ ఆఫీసర్/ తాసిల్దార్ బాల్కొండ

## ఎమ్మెల్యే క్యాంపు పై దాడులు సరికావులి

బాల్కొండ మండల మాజీ కో అప్షన్ సభ్యులు ఎం ఏ షాహిద్



**ప్రజా జ్యోతి,బాల్కొండ మే 7** కరీంనగర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై, ఎమ్మెల్యే పైడి కౌశిక్ రెడ్డీ పై బీజేపీ శ్రేణులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.

ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాలపైనే ముప్పేట దాడులు జరుగుతుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా? లేనట్లా ఏకంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఇలాంటి పరిస్థితులు నెలకొనడం అత్యంత దురదృష్టకరం. బాల్కొండ మండల మాజీ కో అప్షన్ సభ్యులు ఎం ఏ షహీద్ అన్నారు.దాడులకు పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకుని, రాష్ట్రంలో శాంతి భద్రతలను తెలంగాణ డిజిపి కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.ఇలాంటి దాడులు ఆపకపోతే... ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రజా జ్యోతి, బాల్కొండ. మే 7** బాల్కొండ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని గ్రామాలలో శుక్రవారం తేదీ 08/05/2026 నాడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్కో ఎఈ కిషన్ తెలిపారు. 33/11 కెవి విద్యుత్ లైన్ వద్ద చెట్లు తొలగింపు అలాగే మరమ్మత్తుల నేపథ్యంలో గురువారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు.ఈ సందర్భంగా వినియోగదారులు రైతులు సహకరించాలని ఆయన కోరారు

## బోధన్ లో ట్రాఫిక్ ఐలాండ్ వద్ద ఫాగింగ్ లిస్ట్ యంత్రాలను ప్రారంభించిన పోలీస్ కమిషనర్ సాయి చైతన్య..



**ప్రజా జ్యోతి బోధన్. మే. 7..** నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలో నిజాంబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య ఐపీఎస్ వేసవికాలంలో తీవ్ర ఎండల ప్రభావంతో ట్రాఫిక్ సిబ్బంది ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నగరంలో పలు కూడళ్ల వద్ద ఎండ తీవ్రతను తగ్గించడానికి వాకింగ్ మిస్ట్ యంత్రాలను ఏర్పాటు చేయించిన కోర్టు సర్కిల్ పోలీస్ కమిషనర్ ప్రారంభించారు కమిషనర్ ఏర్పాటు చేసినటువంటి విష్ణు యంత్రాలను పనితీరును ట్రాఫిక్ సిబ్బంది నీ అడిగి తెలుసుకున్నారు కమిషనర్ మాట్లాడుతూ సుమారుగా మూడు నుంచి నాలుగు డిగ్రీల వరకు మిస్టి యంత్రాల ద్వారా ఉష్ణోగ్రతను తగ్గించుకోవచ్చని యేసు గురించి కాస్త ఉప్పుసమనం లభిస్తుందని తెలిపారు. అదేవిధంగా ట్రాఫిక్ సిబ్బందికి ఎల్లవేళలా ఆరోగ్యా వృత్య ఎదురయ్యే ఇబ్బందులను రాబోయే రోజులలో తగు చర్యలు తీసుకొని సంక్షేమం కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు. మీస్టు యంత్రాలను ఏర్పాటు చేయడానికి సహకరించిన వాసవి క్లబ్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ అశోక్ సిబ్బంది అనిల్ నరేష్ రహీం బోధన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## బోధన్ గోశాలకు 270 గడ్డి కట్టలు విరాళం..



**ప్రజా జ్యోతి బోధన్. మే. 7.** బోధన్ పట్టణంలోని ఏక చక్రేశ్వర గోశాలలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో గడ్డి కట్టలు పూర్తిగా కాలిపోవడం జరిగింది. ఆవులకు ఆహార గడ్డి కొరత ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న ఎడపల్లి మండలం ఏఆర్పి క్యాంప్ బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన తోకల శ్రీనివాస్ నరేష్ పరుమళ్ళ రమేష్ రామా గౌడ్ వెంకటేష్ దేవరాజు శ్రీనివాస్ మొగులయ్య గౌస్ ముందుకు వచ్చి గోశాలకు 270.గడ్డి కట్టలను అందజేశారు

## అర్హులకే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందించాలి...



**రుద్రూర్, మే 7 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్ అధ్యక్షతన గురువారం గ్రామసభ నిర్వహించారు.ఈ గ్రామ సభలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. అదేవిధంగా నిర్మాణంలో నిలిచిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కాంట్రాక్టర్ ద్వారా త్వరితగతిన పూర్తి చేయించాలన్నారు.నిరుపేదల ఎంపికలో కుల సంఘాలు కీలకపాత్ర పోషించి అర్హుల ఎంపికకు తొడ్పాటు అందించాలని కోరారు.ఈ సమావేశంలో ఉప సర్పంచ్ షేక్ నిస్సార్,వార్డు మెంబర్లు ఈర్వ లక్ష్మి,వడ్ల అమృత,అమంద్ వెంకటేష్,ఇమ్రాన్, శివ, హరీష్,మాజీ విండో చైర్మన్ పత్తి రాము, కటికే రామ్ రాజ్,బచ్చు రాము,ఎముల గజేందర్,ప్రశాంత్ గౌడ్,గ్రామ పెద్దలు,వివిధ కుల సంఘాల సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మైనింగ్ శాఖ ఏడీ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా భేటీ పలు అంశాల పై చర్చ



**నిజామాబాద్ రూరల్ ( ప్రజా జ్యోతి)మే** 7 నిజామాబాద్ మైనింగ్ శాఖ ఏడి గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రమావత్ బాలు గురువారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. అనంతరం పలు అంశాల పై ఎమ్మెల్యే తో చర్చించారు

## పిడిఎస్ బియ్యం పట్టివేత...



రుద్రూర్, మే 7 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండలంలోని జేయన్సీ కాలనీలో షరీఫ్ ఉద్దీన్ ఇంట్లో పిడీఎస్ బియ్యం నిల్వ ఉంచారనే సమాచారం మేరకు పోలీసులు ఇంట్లో తనిఖీలు నిర్వహించగా, 42 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం స్వాధీన పర్చుకుని షరీఫ్ ఉద్దీన్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సాయన్న వెల్లడించారు.

# అన్నదాతల.. వరిగోస

## ఆర్మూర్ లో కురిసినకాల వర్షం
## కల్లాలలో తడిసిన వరి ధాన్యం
## అష్టకష్టాలు పడుతున్న రైతన్నలు



**ప్రజా జ్యోతి మే 07: ఆర్మూర్:** ఆర్మూర్ లో కురిసిన అకాల వర్షంతో అన్నదాతలు అరిగోస పడుతున్నారు. ఓపక్క ధాన్యం కొనుగోలు కేంద్రాలలో జాప్యంతో సతమతమవుతున్న రైతన్నలు.. మరోపక్క కురిసిన భారీ వర్షానికి తీవ్ర నష్టానికి గురయ్యారు. గురువారం సాయంత్రం ఆర్మూర్ డివిజన్ పరిధిలో అరగంట పాటు కురిసిన భారీ వర్షానికి రోడ్డుపై ఆరబోసిన వరి ధాన్యం తడిసి ముద్దయింది. మరోపక్క రోడ్డు పక్కనే కల్లాలలో వరి ధాన్యం కుప్పలు వర్షానికి నానిపోయాయి. ఎండాకాలంలో మండుతున్న ఎండలు ఒకవైపు అయితే, కురుస్తున్న అకాల వర్షాలతో.. ఇది వాన కాలమా..? ఎండాకాలమా..? అర్థం కాక రైతులు సతమతమయ్యారు. వరి కొనుగోలు చేయాలని ఇప్పటికే ఆర్మూర్ మున్సిపల్ కేంద్రంలోని పెర్కిట్ తోపాటు మోర్తాడ్ జాతీయ రహదారిపై, ఏర్గట్ల మండల కేంద్రంలో వరి కొనుగోలు వేగవంతం చేయాలని రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అయినప్పటికిని వరి కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న జాప్యంతో పాటు కురుస్తున్న అకాల వర్షాలతో రైతన్నలు అపార నష్టాన్ని చూడాల్సివస్తుంది. ఇప్పటికైనా అధికారులు వరి కొనుగోలు కేంద్రాలలో ఎక్కడ జాప్యం జరగకుండా వేగవంతం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## బక్రీద్ పండుగను శాంతి సామరస్యాలతో జరుపుకోవాలి -- సీపీ చైతన్య. సూచనలు..






**ప్రజా జ్యోతి బోధన్. మే. 7..** నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని బోధన్ నగర ప్రజలు బక్రీద్ పండుగను శాంతి, సామరస్య వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని కమిషనర్ ఆఫ్ పోలీస్ ప్రజలకు పిలుపునిచ్చారు. పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ చట్టాలను, ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో జంతువుల బలి నిర్వహించవద్దని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వాహనాలను క్రమబద్ధంగా పార్క్ చేయాలని కోరారు. సోషల్ మీడియాలో అపోహలు, రెచ్చగొట్టే పోస్టులు, అసత్య ప్రచారాలను షేర్ చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించిన వెంటనే సమీప పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పండుగను పరస్పర గౌరవం, సోదరభావంతో జరుపుకోవాలని కోరుతూ, “ప్రజలు పోలీసులకు సహకరిస్తే బక్రీద్ వేడుకలు ప్రశాంతంగా, సుఖశాంతులతో జరుగుతాయి” అని సీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పి సాయి చైతన్య కమిషనర్ బోధన్ ఏ సిపి శ్రీనివాస్ ఏ ఎస్పీలు బోధన్ బోధన్ టౌన్ సీఐ వెంకటనారాయణసీఐ.విజయబాబు ఎస్ఐ మచందర్ రెడ్డి.మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ ఇలియాస్ అలీ పాషా మొయినుద్దీన్. మరియు ముస్లిం సోదరులు సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కరీంనగర్‌లో టెన్షన్.. టెన్షన్...



**కరీంనగర్ :** తెలంగాణలో నేతల మాటలు శృతి మించుతున్నాయి. ఈ మాటల మంటలు కారణంగానే కరీంనగర్‌లో ఉద్రికత పరిస్థితులు నెలకొన్నాయి. బండి సంజయ్, కేటీఆర్, పాడి కౌశిక్ రెడ్డి మధ్య మాటల తూటాలు, సవాళ్ల పర్వం సాగుతోంది. ఇది కాస్త దాడుల వరకు వెళ్లింది. బీఆర్ఎస్ నేతల మాటలకు ఆగ్రహం వ్యక్తం చేసిన బీజేపీ శ్రేణులు దాడులకు దెగబడ్డారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీస్‌పై దాడి చేశారు. ప్రెస్ మీట్ జరుగుతుండగానే బీజేపీ కార్యకర్తలు దౌర్జన్యానికి దిగారు. కౌశిక్ రెడ్డి కారును ధ్వంసం చేశారు. రేవంత్, కేటీఆర్ కుమ్మక్కు అయ్యారని అందుకే కాళేశ్వరం సహా ఏ కేసులు కూడా ముందుకు కదలడం లేదని బండి సంజయ్ ఆరోపించారు. దీనిపై కేటీఆర్ కౌంటర్ ఇస్తూ ఎవరు ఎవరితో కుమ్మక్కు అయ్యారో తమకు తెలుసని అన్నారు. చాలా విషయాలు తమ వద్ద ఉన్నాయని సమయం వచ్చినప్పుడు అన్నింటినీ బయటపెడతామన్నారు. ఎవరికి ఎవరు సహాయ మంత్రిగా ఉన్నారో తేలుస్తామని అన్నారు. కచ్చితంగా ఒక్కో విషయం వెలుగులోకి వస్తుందని అన్నారు. దీనిపై బండి సంజయ్ ప్రెస్‌మీట్ పెట్టి కేటీఆర్‌పై తీవ్ర పదజాలంతో దూషించారు. మనిషి పుట్టక అంటూ అసభ్యంగా మాట్లాడారు. కరీంనగర్‌లో పూర్తిగా కేటీఆర్‌ను తిరగనివ్వబోమని అన్నారు. తనపై చేసిన ఆరోపణలు రుజువులు చూపించాలని డిమాండ్ చేశారు. డ్రగ్స్ మత్తులో ఏదేదో మాట్లాడుతున్నారని దునుమాడారు. దీనికి బీఆర్ఎస్ కౌంటర్ ఇచ్చింది. డ్రగ్స్ వాడే అలవాటు బండి సంజయ్‌కు ఉందని అన్నారు. ఉన్నమాట అంటే ఉలుకు ఎందుకని ప్రశ్నించారు. తంబాకు, డ్రగ్స్ తినే అలవాటులో బండి సంజయ్ ఏదేదో మాట్లాడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ దాడిని తట్టుకోలేకపోయిన బీజేపీ శ్రేణులు ఆగ్రహంతో ఊగిపోయారు. ప్రెస్ మీట్ జరుగుతున్న టైంలోనే మాజీ మంత్రి గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీస్‌పై దాడికి తెగబడ్డారు. లోపల ప్రెస్ మీట్ జరుగుతున్న టైంలోనే విధ్వంసం సృష్టించారు. దాడులపై పాడి కౌశిక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై బీజేపీ, కాంగ్రెస్ కలిపి హత్యాయత్నం చేశారని ఆరోపించారు. ఎమ్మెల్యేపైనే ఈ స్థాయిలో దాడులు చేస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. తనను చంపేందుకు ఇప్పటికే రెక్కీ నిర్వహించారని ఇదే విషయాన్ని ఉదయం పెట్టిన ప్రెస్ మీట్‌లో చెప్పానని అన్నారు. అదే ఇప్పుడు కనిపించిందన్నారు. తనను చంపేందుకు కత్తులు, బాంబులు, రాడ్లతో వచ్చారని అన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ దారి తప్పిందని చెప్పడానికి వరుసగా జరుగుతున్న ఘటనలే ఉదాహరణ అని అన్నారు. దాడులు చేసిన వారిపై కఠినంగా శిక్షించాలని పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. వారిపై హత్యాయత్నం కేసులు నమోదు చేయాలన్నారు. వారిని వెంటనే రిమాండ్‌కు తరలించాలని అన్నారు. తాను ఎవరినీ రెచ్చగొట్టలేదని అన్నారు. బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు తాము రియాక్ట్ అయ్యామని అన్నారు.

**పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్**

కరీంనగర్‌లో టెన్షన్ టెన్షన్. మాటలు హద్దు దాటి దాడుల వరకు వెళ్లాయి. పరిస్థితి అదుపులోకి తీసుకొచ్చేందుకు పోలీసులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని అరెస్టు చేసి తరలించారు. దీనిపై ఆయన మండిపడ్డారు. దాడులు చేసిన వారిని వదిలేసి తనను అదుపులోకి తీసుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.అరెస్టుకు ముందు ప్రెస్‌మీట్ పెట్టిన కౌశిక్ రెడ్డి రేవంత్, బండి సంజయ్‌పై తీవ్ర విమర్శలు చేశారు. కరీంనగర్‌లో తుపాకి సంస్కృతి పెరుగుతుందని ప్రశ్నించామని అందుకే బండి సంజయ్, రేవంత్ రెడ్డి కలిసి తన గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తాను ఎప్పుడూ ఎవరినీ రెచ్చగొట్టలేదన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే దానికి తమ పార్టీ నుంచి కౌంటర్ ఇచ్చామన్నారు. కేటీఆర్ డ్రగ్స్ తీసుకుంటున్నారని కామెంట్ చేయడంతోనే తాము కూడా బండి సంజయ్‌పై అనుమానం వ్యక్తం చేశామన్నారు. అలా తంబాకు, డ్రగ్స్ కలిపి తీసుకోవడం వల్లే తలపై జుట్టు ఊడిపోయిందని అన్నట్టు చెప్పారు. వారు చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తే దాడులు చేస్తారా అని కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని అన్నారు. అందుకే ఎమ్మెల్యేగా తనపై హత్యాయత్నం జరిగిందని ఆరోపించారు. ఎమ్మెల్యేగా ఉన్న తనకే రాష్ట్రంలో రక్షణ లేకుంటే సామాన్యుడి పరిస్థితి ఏంటని నిలదీశారు. ఇలాంటి వారికి అధికారం కట్టబెడితే పరిస్థితి ఎలా ఉంటుందో అర్థమవుతుందన్నారు. వాళ్లు కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావును తిట్టొచ్చు కానీ తాము మాత్రం కౌంటర్ ఇవ్వకూడదా అని ప్రశ్నించారు. తనపై జరిగిన దాడిలో ప్రభుత్వ హస్తం కూడా ఉందన్నారు కౌశిక్ రెడ్డి. ఉదయం పెట్టిన ప్రెస్‌మీట్‌లో తనపై హత్యాయత్నం జరుగుతుందని చెప్పానని అన్నారు. దీని కోసం రెక్కీ నిర్వహిస్తున్నారని కూడా వెల్లడించారని వివరించారు. చెప్పినట్టుగానే తనపై రాడ్లు, కత్తులు, బాంబులతో వచ్చి దాడికి తెగబడ్డారని ఆరోపించారు. తన కార్యకర్తలకు గాయాలు అయ్యాయని, తన కారు ధ్వంసమైందని చెప్పారు. పోలీసులకు కూడా గాయాలు అయినట్టు వెల్లడించారు. దాడికి పాల్పడిన వారిపై అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. వారిపై హత్యాయత్నం కేసులు నమోదు చేయాలన్నారు. అయితే ఇక్కడ దాడి చేసిన వారిని వదిలేసి తనను అరెస్టు చేయడంపై మండిపడ్డారు.

# నేను ఆ రోజు బ్రోతల్ కీపర్‌గా వెళ్లా..

**రెండు గంటలు చాలా టెన్షన్ పడ్డా..': మల్కాజిగిరి సీపీ సుమతి**




**హైదరాబాద్ :** మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి చేపట్టిన సాహసోపేతమైన స్టింగ్ ఆపరేషన్లు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల అర్ధరాత్రి వేళ సాధారణ మహిళగా రోడ్డుపై నిలబడి వేధింపులకు పాల్పడుతున్న 40 మంది పోకిరీలను పట్టుకున్నారు. గతంలోనూ తన ప్రాణాలకు తెగించి హ్యూమన్ ట్రాఫికింగ్ ముఠాలను ఎలా మట్టుబెట్టారో ఆమె ఓ యూట్యూబ్ ఛానెల్‌తో పంచుకున్నారు. పోలీసు డ్రెస్సులో మాత్రమే కాకుండా.. సాధారణ పౌరురాలిగా మారి నేరస్తుల గుండెల్లో వణుకు పుట్టిస్తున్న ఈ ఐపీఎస్ అధికారిణి ప్రస్థానం నేటి యువతకు నిజంగా స్ఫూర్తిదాయకం.సీనియర్ ఐపీఎస్, మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. దిల్‌సుఖ్‌నగర్ బస్టాండ్ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టేందుకు ఓ సాధారణ మహిళగా ఆమె స్రీకెట్ ఆపేరషన్ చేపట్టారు. ఆపరేషన్‌లో భాగంగా అర్ధరాత్రి రోడ్డుపై నిలబడిన ఆమెను దాదాపు 40 మంది పోకిరీలు వేధింపులకు పాల్పడ్డారు. జుగుప్సకరమైన మాటలతో ఇబ్బందులకు గురి చేశారు. వారందరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. అయితే సుమతి ఇలా ఫీల్డ్ ఆపరేషన్లు చేపట్టడం ఇదే తొలిసారు కాదు. ఆమె గంతంలోనూ ఇలాగే సీక్రెట్ ఆపేరషన్లు చేపట్టి అమ్మాయిల అక్రమ రవాణా, వేధింపులకు గురి చేస్తున్న వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. 2004 సమయంలో హైదరాబాద్ కూకట్‌పల్లిలో అమ్మాయిలను వ్యభిచార రొంపిలోకి దింపుతున్న ఓ ముఠా ఆట కట్టించారు. ఆ రోజు ఏం జరిగింది..? ఎలా ఆ ముఠాను పట్టుకున్నారనే విషయాలను ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు.అమ్మాయిలతో ట్రాఫికింగ్ చేస్తున్నారన్న సమాచారంతో అప్పట్లో ఓ స్టింగ్ ఆపరేషన్ చేపట్టాం. హైదరాబాద్ నగరంలో చాలా చోట్ల రైడ్ చేశాం. చివరగా.. కూకట్‌పల్లి, చందానగర్ ఏరియాలో మాకు ఓ ఇన్ఫర్మేషన్ దొరికింది. అమ్మాయిలను రొంపిలోకి దింపుతున్న వాళ్లను పట్టుకునేందుకు నేను కూడా ఓ బ్రోతల్ కీపర్‌లాగా వెళ్లాలనుకున్నా. మేం చేసిన ఆపరేషన్‌లో అదొక భాగం. దీంతో నేను బిజినెస్ చేసేవాళ్ల దగ్గరకు వెళ్లా. వెళ్తూ వెళ్తూ వెపన్ పెట్టుకున్నా. అమ్మాయిలను సప్లయ్ చేసేవాళ్ల ఆటో ఎక్కి కూకట్‌పల్లి నుంచి బయల్దేరాం. అలా వెళ్తున్న క్రమంలో నన్ను ఫాలో అవుతున్న ఇద్దరు ఎస్సైల వెహికల్ మిస్ అయిపోయింది. చివరకు నన్ను ఓ బ్రోకర్ అమ్మాయిలను ట్రాఫికింగ్ చేసే చోటుకు తీసుకెళ్లారు.అక్కడ లావుగా ఉన్న ఉ ముగ్గురు లేడీస్ ఉన్నారు. వారితో మాట్లాడటానికి వచ్చిన మరికొందరు అమ్మాయిల సప్లయర్స్ కూడా ఉన్నారు. ఇది చాలా సినిమాటిక్‌గా ఉంది. నన్ను చూసి వాళ్లకు డౌట్ వచ్చింది. ఇంత యంగ్ ఉంది నిజంగానే బ్రోకరా..? అని సందేహించారు. కానీ నేను వాళ్లను చాలా తెలివిగా నమ్మించాను. నేను ఆర్గనైజర్‌గా అక్కడకు వెళ్లి.. నా దగ్గర 10 మంది అమ్మాయిలు ఉన్నారని చెప్పా. దాంతో వాళ్లలో ఒకడు మీ లోకేషన్ దగ్గరకు తీసుకెళ్లమని బలవంతపెట్టాడు. ఇప్పుడు కాదు..15 రోజుల తర్వాత కాంటాక్ట్ అవుతా అని చెప్పా. అయినా వాళ్లు ఇప్పుడే కాంటాక్ట్ ఇవ్వాలని చెప్పటంతో వారికి అనుమానం రాకుండా వారితో పాటే ఆటోలో ఎక్కి బయల్దేరాం. అలా తిరిగి కూకట్‌పల్లి వరకు వచ్చాం. పోలీసులకు నాకు కాంటాక్ట్ లేదు. సైట్‌లోకి ఎవరూ రాలేదు. దాంతో రెండు నిమిషాల్లో ఫోన్ చేసుకొని వస్తానని సినిమాల్లో చూపించిన మాదిరిగా బురిడీ కొట్టించి మా వాళ్లను అక్కడకు పిలిపించా.అమ్మాయిలను సప్లయ్ చేసే ఆర్గనైజర్లు, ఆ ముఠా సభ్యులు దొరికిపోయారు. కానీ ఆ రెండు గంటలు చాలా టెన్షన్ పడ్డా. ఏ మాత్రం తేడా వచ్చినా.. నేను సేవ్ అవ్వలేను.. డిపార్ట్‌మెంట్ ఇబ్బందుల్లో పడుతుంది. కానీ నా దగ్గర వెపన్ ఉండటమే నా ధైర్యం. అమ్మాయిలు ఏ సమయంలోనైనా ధైర్యంగా ఉండాలి. మనల్ని మనం కాపాడుకునేందుకు ప్రయత్నించాలి. కాలేజీలో చదువుకునే సమయంలో నేను కూడా చాలా సార్లు వేధింపులకు గురయ్యా. కానీ ధైర్యంగా ముందడుగా వేయాలి. తల్లిదండ్రులు కూడా అమ్మాయిల్లో ధైర్యాన్ని నూరిపోయాలి.' అని సీపీ సుమతి వెల్లడించారు.

# విద్యార్థులకు రేవంత్ సర్కార్ తీపి కబురు..

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగంలో కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. 2026–27 విద్యాసంవత్సరం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపుల్లో కొత్త విధానాన్ని అమలు చేయనుంది. ముందుగా దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకే నిధుల విడుదలలో ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, ఏ ఏడాది ఫీజులు ఆ ఏడాదే చెల్లించేలా ఎస్సీ సంక్షేమ శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. మరోవైపు.. విద్యా వ్యవస్థలో సంస్కరణల నేపథ్యంలో ఇంటర్ అడ్మిషన్ల షెడ్యూల్‌ను బోర్డు తాత్కాలికంగా రద్దు చేసింది.తెలంగాణ రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ముఖ్యంగా ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంటున్న ఫీ రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల పంపిణీలో పారదర్శకత, వేగం పెంచేందుకు 2026–27 విద్యాసంవత్సరం నుండి కొత్త విధానాన్ని తీసుకురాబోతోంది. ఇందుకోసం సంక్షేమ శాఖల నోడల్ విభాగమైన ఎస్సీ సంక్షేమ శాఖ పలు కీలక ప్రతిపాదనలను సిద్ధం చేసింది. ఈ కొత్త విధానం ప్రకారం ఫస్ట్ కమ్ – ఫస్ట్ సర్వ్ పద్ధతిలో అంటే ఎవరు ముందుగా దరఖాస్తు చేసుకుంటే వారికే నిధుల విడుదలలో తొలి ప్రాధాన్యత లభిస్తుంది.ప్రస్తుతం అమల్లో ఉన్న విధానం ప్రకారం.. ఒక విద్యాసంవత్సరానికి సంబంధించిన ఫీజులను మరుసటి ఏడాది చెల్లించే ఆనవాయితీ ఉంది. దీనివల్ల విద్యార్థులు, కళాశాల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. దీనిని అధిగమించేందుకు ఇకపై ఏ విద్యాసంవత్సరానికి సంబంధించిన ఫీజులను అదే ఏడాదిలో పూర్తి చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఏటా సుమారు రూ.2,300 కోట్ల నుంచి రూ.2,400 కోట్ల వరకు ఉండే ఈ నిధులను ఒకేసారి విడుదల చేయాలా? లేక విడతల వారీగా ఇవ్వాలా? అనే అంశంపై స్పష్టమైన టైమ్ షెడ్యూల్‌ను ప్రభుత్వం ప్రకటించనుంది. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయవద్దని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల నేపథ్యంలో.. అడ్మిషన్లు ప్రారంభమయ్యేలోపే ప్రభుత్వం దీనిపై పూర్తి స్పష్టత ఇవ్వనుంది.ఇదిలా ఉండగా.. తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా మండలి విద్యార్థులకు షాక్ ఇస్తూ అడ్మిషన్ల షెడ్యూల్‌ను తాత్కాలికంగా రద్దు చేసింది. మే 4న విడుదల చేసిన అడ్మిషన్ల సర్క్యులర్‌ను తక్షణమే ఉపసంహరించుకుంటున్నట్లు బోర్డు కార్యదర్శి ప్రకటించారు.

## తమిళనాడు ప్రజలు టీవీకేకు ఇచ్చిన తీర్పును గవర్నర్ అగౌరవపరుస్తున్నారు

**రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్న గవర్నర్**


**తమిళనాడు గవర్నర్ తీరుపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర అసంతృప్తి**

**హైద్రాబాద్ :** తమిళనాడు ప్రజలు టీవీకేకు ఇచ్చిన తీర్పును గవర్నర్ అగౌరవపరుస్తున్నారు రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్న గవర్నర్ ? ప్రజాతీర్పును గౌరవించి తీరాలనిటీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారుగాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ108 స్థానాలు గెలిచి సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించిన టీవీకేను ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించకపోవడం దురదృష్టకరం గవర్నర్ తీరు రాజ్యాంగ స్ఫూర్తిని సమాధి చేసేట్లు ఉంది గవర్నర్ తీసుకుంటున్న నిర్ణయాలు ఢిల్లీలో బీజేపీ హైకమాండ్ నుంచి వస్తున్నాయని అనుమానాలు కలుగుతున్నాయిసింగిల్ లార్జెస్ట్ పార్టీకి అవకాశమివ్వాలని సర్కారియా కమిషన్, బొమ్మై కేసు సుప్రీంకోర్టు తీర్పులు స్పష్టంగా చెబుతున్నాయి గవర్నర్‌కు రాజ్యాంగం చదవడం తెలియదా ? లేక రాజ్యాంగానికి వ్యతిరేఖంగా ప్రవర్తించాలని ఉద్దేశపూర్వకంగా చేస్తున్నారా? తమిళనాడులో గవర్నర్ ద్వారా పాలించాలని బీజేపీ చూస్తోంది ? 59 సంవత్సరాల ద్రావిడ పార్టీల పాలనకు ప్రజలు చెక్ పెట్టిన మార్పును అడ్డుకోవడానికి గవర్నర్‌ను ఆయుధంగా వాడుకుంటోందికాంగ్రెస్ మద్దతు ప్రకటించిన తర్వాత కూడా అవకాశం ఇవ్వకపోవడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం గవర్నర్ కేరళ పర్యటన పేరుతో మరింత జాప్యం చేయడం యాధృచ్ఛికం కాదు ? కుట్ర రాజకీయాల్లో భాగమే విజయ్ రెండుసార్లు రాజ్‌భవన్‌కు వెళ్ళినా వట్టిచేతులతో తిరిగిరావడం చూస్తే ? గవర్నర్ రాజ్యాంగ పదవిలో ఉన్న బీజేపీ గేట్‌కీపర్ అని స్పష్టమవుతోంది రాజ్యాంగం ప్రకారం గవర్నర్ హోదా నామమాత్రమే ? విచక్షణాధికారాన్ని బీజేపీ కోసం దుర్వినియోగం చేయడం రాజ్యాంగ ద్రోహం అని విమర్శించారు. కోట్ల మంది ఓట్లు వేసి విజయ్ పార్టీని గెలిపిస్తే ? వారి కలలను గవర్నర్ రాజ్‌భవన్‌లో బంధించడం ప్రజాస్వామ్యానికి మచ్చ గవర్నర్ పదవి రాజ్యాంగ పదవి ? దాన్ని బీజేపీ రాజకీయ పావుగా వాడుకుంటే దేశంలో ఫెడరల్ వ్యవస్థకే ప్రమాదం అని అన్నారు.

## జూన్ 8న హైదరాబాద్‌లో చేప ప్రసాదం పంపిణీ..

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో ఏటా ఇచ్చే చేప ప్రసాదం పంపిణీకి ముహూర్తం ఖరారైంది. ఈ ఏడాది జూన్ 8వ తేదీన బత్తిని కుటుంబం ఈ మందును పంపిణీ చేయనుంది. ఆస్తమా, శ్వాసకోశ ఇబ్బందులతో బాధపడే వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు. ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా భారీగా జనం వస్తారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు.చేప మందు పంపిణీ కార్యక్రమం నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరగనుంది. మృగశిర కార్తె సందర్భంగా బత్తిని హరినాథ్ గౌడ్ వారసులు ఈ సేవను అందిస్తారు. వేలాది మంది వచ్చే అవకాశం ఉన్నందున ఎగ్జిబిషన్ మైదానంలో అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రసాదం కోసం వచ్చే వారు ముందుగానే వేదిక వద్దకు చేరుకోవడం మంచిది.దశాబ్దాల కాలంగా బత్తిని కుటుంబ సభ్యులు ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. దీనిని తీసుకోవడానికి తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా జనం వస్తుంటారు. ప్రభుత్వం కూడా భక్తుల కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటోంది. జూన్ 8న ఉదయం నుంచే పంపిణీ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుంది.

## తెలంగాణ వ్యాప్తంగా హైడ్రా విస్తరణకు ప్రభుత్వం నిర్ణయం




**హైదరాబాద్ :** తెలంగాణ అంతటా హైడ్రాను విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. రాష్ట్రవ్యాప్జంగా హైడ్రాకు వినతులు వస్తున్నాయని.. ఈ నేపథ్యంలో హైడ్రా పరిధిని రాష్ట్రమంతటా విస్తరించాలని నిర్ణయించినట్లు వివరించారు. గురువారం నల్గొండ జిల్లాలో పర్యటించిన హైడ్రా కమిషనర్.. ఈ విషయాన్ని వెల్లడించారు. ఇప్పటి వరకూ కోట్ల విలువైన భూములను కబ్జాదారుల చెర నుంచి హైడ్రా కాపాడినట్లు వివరించారు రాష్ట్రవ్యాప్తంగా హైడ్రాను విస్తరించాలని.. తెలంగాణ సర్కారు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఈ విషయాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్వయంగా వెల్లడించారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడలో రంగనాథ్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడిన ఆయన.. రాష్ట్రవ్యాప్తంగా హైడ్రా సేవలు విస్తరించాలంటూ ప్రజల నుంచి వినతులు ఎక్కువగా వస్తున్నాయని రంగనాథ్ అన్నారు. ఈ నేపథ్యంలో హైడ్రాను రాష్ట్రమంతా విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. హైడ్రాకు కబ్జాలపై వేలాదిగా ఫిర్యాదులు వస్తున్నాయని.. ఆ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.ఈ క్రమంలోనే నాలుగు వారాలు ప్రజావాణిని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైడ్రాకు ఇప్పటికే చాలా ఫిర్యాదులు, దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించడం కోసమే నాలుగు వారాలు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు రంగనాథ్ వివరించారు.హైడ్రాకు వ్యతిరేకంగా కొంతమంది న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారని పేర్కొ?నారు. మరోవైపు హైడ్రా చర్యల కారణంగా ఇప్పటి వరకూ సుమారుగా రూ. 85 వేల కోట్ల విలువైన భూములను కబ్జాల నుంచి కాపాడామని రంగనాథ్ వెల్లడించారు. మరో సంవత్సరంలోగా రూ.లక్ష కోట్లు విలువైన భూములను కాపాడుతామని స్పష్టం చేశారు. కేవలం హైడ్రా పరిధిలోనే పది లక్షల కోట్ల విలువైన భూములు కబ్జాకు గురైనట్లు సమాచారం ఉందని హైడ్రా కమిషనర్ తెలిపారు.మరోవైపు జూన్ ఎనిమిదో తేదీ నుంచి హైడ్రా ప్రజావాణి కార్యక్రమం తిరిగి ప్రారంభం కానుంది. పెండింగ్ ఫిర్యాదులను ప్రాధాన్య క్రమంలో పరిష్కరించాలనే ఉద్దేశంతో నాలుగు వారాల పాటుఈ కార్యక్రమానికి విరామం ఇచ్చారు.. ప్రజావాణితో పాటు, వివిధ రూపాల్లో వచ్చిన ఫిర్యాదులన్నీ క్లియర్ చేయాలనే ఉద్దేశంతోనే ఈ విరామాన్ని ప్రకటించినట్లు తెలిపారు. అయితే గతంలో ఇచ్చిన ఫిర్యాదుదారులు అత్యవసరమని భావిస్తే కార్యాలయానికి వచ్చి నేరుగా కలవవచ్చని రంగనాథ్ తెలిపారు. అలాగే ముఖ్యమైన సమస్యలున్నా నేరుగా కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేయవచ్చునని హైడ్రా కమిషనర్ రంగనాథ్ బుధవారం రోజున ఓ ప్రకటనలో తెలిపారు.

## సాముహిక శ్రీమంతాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని


**హైదరాబాద్ :** నవ మాసాలు కడుపులో మోసి, కని పెంచి పెద్ద చేసే తల్లి ప్రేమ, త్యాగం ఎంతో గొప్పదని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం సనత్ నగర్ లోని ఆదిత్య నగర్ కమిటీ హాల్ లో శ్రీ మాతా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక శ్రీమంతాలు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 35 మంది గర్భిణీలకు పండ్లు, పౌష్టికాహారం అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదర్స్ డే సందర్భంగా ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహించిన కుసుమ విజయ ను అభినందించారు. శ్రీ మాతా సేవా సమితి ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు, మహిళలకు, కుట్టు శిక్షణ, సామూహిక శ్రీమంతాలు వంటి విభిన్న కార్యక్రమాలు నిర్వహించడం సంతోష దాయకం అన్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణ అంతా డబ్బుతో ముడి పడి ఉన్నాయని, నా సహాయ సహకారాలు ఉంటాయని ప్రకటించారు. గర్భిణీ లకు వారి వారి కుటుంబ సభ్యులు శ్రీమంతం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని,



# బాదం పప్పులు.. ఇలా తిన్నారంటే బంపర్ బెనిఫిట్స్?

మనం సాధారణంగా బాదం పప్పులను నానబెట్టి తింటాము. బాదం పప్పులు మేధస్సును పెంచుతాయని మనందరికీ తెలుసు. అయితే, వీటిని తినే పద్ధతిలో చిన్న మార్పు చేయడం వల్ల రెట్టింపు ప్రయోజనాలను పొందవచ్చు. అందుకే మీరు ఎప్పుడైనా ఉడకబెట్టిన లేదా బ్లాంచ్ చేసిన బాదం పప్పులు తిన్నారా..? దీని వల్ల కలిగే ప్రయోజనాలు, వాటిని తయారు చేసే విధానం గురించి ఇక్కడ ఆసక్తికరమైన విషయాలు ఉన్నాయి. బాదంను పొట్టు తీసి తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి. బ్లాంచ్డ్ బాదం అంటే ఏమిటి?: బాదం పప్పులను కొద్దిసేపు వేడి నీటిలో ఉడకబెట్టి, వాటి పొట్టును తొలగించడాన్నే బ్లాంచింగ్ అంటారు. ఈ పద్ధతి వల్ల బాదం పప్పులు మెత్తగా మారి, తినడానికి రుచిగా ఉంటాయి. బాదం పప్పులను ఉడకబెట్టడం వల్ల వాటిపై ఉండే పొట్టు సులభంగా విడిపోతుంది. ఈ పొట్టులో ఉండే టానిన్ అనే పదార్థం శరీరానికి పోషకాలు అందకుండా అడ్డుకుంటుంది. కాబట్టి బ్లాంచ్ చేసిన బాదం తినడం వల్ల శరీరానికి పూర్తిస్థాయిలో విటమిన్లు, ప్రోటీన్లు అందుతాయి. మెరుగైన జీర్ణక్రియ: బాదం పొట్టులో ఉండే టానిన్లు జీర్ణక్రియకు ఆటంకం కలిగిస్తాయి. ఉడకబెట్టిన బాదం పొట్టు లేకుండా ఉండటం వల్ల కడుపులో ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్వరగా జీర్ణమవుతాయి. చిన్నపిల్లలు, వృద్ధులకు ఇది ఉత్తమమైన పద్ధతి. ఉడకబెట్టిన బాదం పప్పులు జీర్ణం కావడానికి చాలా సులభంగా ఉంటాయి, ముఖ్యంగా జీర్ణక్రియ సమస్యలు ఉన్నవారికి ఇది ఎంతో మేలు చేస్తుంది. పోషకాల శోషణ: పొట్టు తీసిన బాదం తినడం వల్ల అందులోని విటమిన్ ఇ, మెగ్నీషియం, ఆరోగ్యకరమైన కొవ్వులను శరీరం త్వరగా గ్రహిస్తుంది. ఇది గుండె ఆరోగ్యానికి, రక్తపోటు నియంత్రణకు సహాయపడుతుంది. ఉడకబెట్టిన బాదంలోని యాంటీ ఆక్సిడెంట్స్ గుణాలు పెరుగుతాయని, ఇది చర్మం, జుట్టు ఆరోగ్యానికి కూడా ఎంతో తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. వంటల్లో వినియోగం: బ్లాంచ్ చేసిన బాదంను మిక్సీ పట్టి బాదం పాలు లేదా స్వీట్లలో వాడటం వల్ల వంటకానికి మంచి రంగు, క్రీమీ టెక్స్చర్ వస్తుంది. నానబెట్టిన బాదం కంటే ఉడకబెట్టిన బాదం తింటే బాదంలోని అసలైన శక్తి శరీరానికి అందుతుందని నిపుణులు సూచిస్తున్నారు. మీరు బరువు తగ్గాలనుకున్నా లేదా మెదడు చురుగ్గా ఉండాలన్నా, ఈ పద్ధతిని ప్రయత్నించి చూడండి. తయారు చేసే విధానం: ఒక పాత్రలో నీటిని బాగా మరిగించండి. అందులో బాదం పప్పులను వేసి సరిగ్గా 60 నుండి 90 సెకన్ల పాటు ఉంచండి. వెంటనే వాటిని వడకట్టి, ఐస్ వాటర్ లేదా చల్లటి నీటిలో వేయండి. ఇప్పుడు మీ వేళ్లతో నొక్కితే పొట్టు సులభంగా వచ్చేస్తుంది.

# అల్జీమర్స్ ముప్పు ఆడవారికే ఎందుకు ఎక్కువ?




వయసు పైబడిన వారిలో కనిపించే అతిపెద్ద ఆరోగ్య సమస్య అల్జీమర్స్ అయితే, ఈ వ్యాధి పురుషుల కంటే మహిళల్లోనే ఎక్కువగా కనిపిస్తుండటం ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అల్జీమర్స్ బాధితుల్లో మూడింట రెండు వంతులు మహిళలే ఉండటం గమనార్హం. అసలు దీనికి కారణాలు ఏంటి? సైన్స్ ఏం చెబుతోంది? మహిళల్లో హార్మోన్ల మార్పులు అల్జీమర్స్ ముప్పును పెంచుతాయి. ముఖ్యంగా మెనోపాజ్ సమయంలో ఈస్ట్రోజెన్ హార్మోన్ స్థాయిలు పడిపోతాయి. మెదడు కణాలను రక్షించడంలో ఈస్ట్రోజెన్ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ హార్మోన్ తగ్గడం వల్ల మెదడులో మార్పులు సంభవించి మతిమరుపుకు దారితీసే అవకాశం ఉంది. కొన్ని ప్రత్యేకమైన జన్యువులు మహిళలపైనే ఎక్కువ ప్రభావం చూపుతాయి. ముఖ్యంగా ఝఖూఇ-4 అనే జన్యువు ఉన్న మహిళల్లో, అదే జన్యువు ఉన్న పురుషుల కంటే అల్జీమర్స్ వచ్చే రిస్క్ చాలా ఎక్కువగా ఉన్నట్లు పరిశోధనల్లో తేలింది. సాధారణంగా పురుషుల కంటే మహిళలు ఎక్కువ కాలం జీవిస్తారు. అల్జీమర్స్ అనేది వయసుతో పాటు పెరిగే వ్యాధి. మహిళలు ఎక్కువ కాలం జీవించడం వల్ల వృద్ధాప్యంలో ఈ వ్యాధి బారిన పడే అవకాశాలు కూడా సహజంగానే పెరుగుతున్నాయి. మహిళల మెదడులో గ్లూకోజ్ వినియోగం, శక్తి ఉత్పత్తి ప్రక్రియలు పురుషుల కంటే భిన్నంగా ఉంటాయి. మెనోపాజ్ దశలో మెదడుకు అందే శక్తి తగ్గడం వల్ల అమిలాయిడ్ ప్లాక్స్ వంటి వ్యర్థాలు మెదడులో పేరుకుపోయి జ్ఞాపకశక్తిని దెబ్బతీస్తాయి. అల్జీమర్స్ నుంచి తప్పించుకోవడానికి లేదా దాని తీవ్రతను తగ్గించడానికి నిపుణులు కొన్ని సూచనలు చేస్తున్నారు.దీనికోసం సరైన ఆహారం అవసరమని అంటున్నారు.మెదడు పనితీరును మెరుగుపరిచే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ఆకుకూరలు తీసుకోవాలి.శారీరక శ్రమ మెదడుకు రక్త ప్రసరణను పెంచుతుంది.సుడోకు, పజిల్స్ పూర్తి చేయడం, కొత్త విషయాలు నేర్చుకోవడం ద్వారా మెదడును యాక్టివ్‌గా ఉంచాలి.డాక్టర్ల సలహాతో మెనోపాజ్ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అల్జీమర్స్ అనేది కేవలం వృద్ధాప్య సమస్య మాత్రమే కాదు, మహిళల విషయంలో ఇది హార్మోన్లు మరియు జన్యువుల కలయిక. అందుకే మహిళలు 40 ఏళ్ల నుంచే తమ మెదడు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం అవసరం.

# టీ ఇలా తాగుతున్నారా?



చాలామందికి ఉదయం నిద్రలేవగానే వేడివేడి టీ కప్పుతో రోజును ప్రారంభించడం ఒక అలవాటు. ఆ ఛాయ్ పడకపోతే ప్రాణం లేవదని, బుర్ర పనిచేయదని అంటుంటారు. అయితే, పరగడుపున టీ తాగడం వల్ల మీ శరీరంలో కొన్ని ప్రతికూల శారీరక మార్పులు సంభవిస్తాయని మీకు తెలుసా? ఖాళీ కడుపుతో టీ తాగడం అనేది కేవలం ఒక అలవాటు మాత్రమే కాదు, అది మీ జీర్ణవ్యవస్థను దెబ్బతీసే ప్రమాదకరమైన సంకేతం కూడా కావచ్చు. టీలో ఉండే కెఫీన్ శరీరానికి తక్షణమే ఉత్సాహాన్ని ఇస్తుందని మనం భావిస్తాం. కానీ, పరగడుపున దీనిని తీసుకోవడం వల్ల కడుపులో యాసిడ్ స్రావం ఒక్కసారిగా పెరుగుతుంది. దీనివల్ల అజీర్ణం, ఛాతీలో మంట మరియు కడుపులో అసౌకర్యం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ అలవాటును దీర్ఘకాలం పాటు కొనసాగిస్తే, కడుపు లోపల ఉండే సున్నితమైన పొర దెబ్బతిని, కడుపులో అల్సర్లు వచ్చే ప్రమాదం కూడా ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. డీహైడ్రేషన్: రాత్రంతా నిద్రపోయి ఉదయం లేవగానే మన శరీరం సహజంగానే కొంత డీహైడ్రేషన్‌కు గురై ఉంటుంది. టీకి మూత్రవిసర్జనను ప్రేరేపించే గుణం ఉండటం వల్ల, ఖాళీ కడుపుతో దీనిని తాగినప్పుడు శరీరంలోని ద్రవాలు మరింత తగ్గిపోతాయి. దీనివల్ల రోజు మొదట్లోనే తీవ్రమైన అలసట, నీరసం మరియు తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. చాలామంది తమకు టీ తాగకపోవడం వల్ల తలనొప్పి వస్తుందని భావిస్తారు, కానీ వాస్తవానికి టీ వల్ల కలిగే డీహైడ్రేషన్ కూడా ఒక కారణం కావచ్చు. ఉదయాన్నే లేవగానే టీకి బదులుగా ఒక గ్లాసు గోరువెచ్చని నీటిని తాగడం అత్యంత ఉత్తమమైన అలవాటు. నీరు తాగడం వల్ల శరీరంలోని విషతుల్యాలు బయటకు వెళ్లిపోతాయి మరియు జీర్ణవ్యవస్థ ఉత్తేజితమవుతుంది. ఒకవేళ మీరు టీ తాగాలనుకుంటే, ఏదైనా అల్పాహారం లేదా భోజనం చేసిన తర్వాత తీసుకోవడం సురక్షితం. అప్పుడు ఆహారం కడుపులో ఉండటం వల్ల టీలోని కెఫీన్ నేరుగా కడుపు గోడలపై ప్రభావం చూపదు. చిన్నపాటి మార్పులే పెద్ద ఆరోగ్య ఫలితాలను ఇస్తాయి. టీలో అల్లం లేదా యాలకులు వంటి సహజ పదార్థాలు చేర్చుకోవడం మంచిదే అయినప్పటికీ, అది పరగడుపున తాగకపోవడమే శ్రేయస్కరం. ఉదయాన్నే నీటితో పాటు కొన్ని నానబెట్టిన బాదం పప్పులు లేదా వాల్‌నట్స్ తీసుకోవడం వల్ల మీ శరీరానికి తగిన పోషణ లభిస్తుంది. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం మీ ఉదయపు అలవాట్లను ఒక్కసారి పునరాలోచించుకోండి.

# దానిమ్మ తొక్కలను చెత్తలో పడేస్తున్నారా?



ఆయుర్వేదం ప్రకారం ప్రకృతిలో దొరికే ప్రతి వస్తువు ఒక ఔషధమే. ఈ క్రమంలో దానిమ్మ పండును పోషకాల గని అని పిలుస్తాం. కానీ పండు కంటే దాని తొక్కలోనే ఎక్కువ యాంటీఆక్సిడెంట్లు, మినరల్స్ ఉంటాయని పరిశోధనలు చెబుతున్నాయి. సాధారణంగా మనం దానిమ్మ పండును తిని, దాని తొక్కలను వేస్ట్ అని భావించి చెత్తబుట్టలో పారేస్తుంటాం. కానీ ఆయుర్వేదం, ఆధునిక పోషకాహార నిపుణుల ప్రకారం.. పండు కంటే దానిమ్మ తొక్కలోనే అత్యధిక ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి. ఇందులో ఉండే ఫినోలిక్ ఆమ్లం, ఫ్లేవనాయిడ్లు, టానిన్లు, యాంటీఆక్సిడెంట్లు మన శరీరానికి ఒక రక్షణ కవచంలా పనిచేస్తాయి. మెరిసే చర్మం కోసం సహజమైన ఫేస్ ప్యాక్: ముఖంపై మొటిమలు, నల్లటి మచ్చలు లేదా గుల్లలతో బాధపడేవారికి దానిమ్మ తొక్క ఒక వరప్రసాదం. ఎండిన దానిమ్మ తొక్కల పొడిని కొద్దిగా గులాబీ నీటితో కలిపి పేస్ట్‌లా చేయండి. ఈ ప్యాక్‌ను వారానికి రెండుసార్లు ముఖానికి రాసుకుంటే, చర్మంపై ఉండే బ్యాక్టీరియా నశించి, చర్మం కాంతివంతంగా మారుతుంది. ఇది రసాయనాలు లేని సహజమైన సౌందర్య సాధనం. కడుపు సమస్యలకు చెక్: వేసవి కాలంలో వేధించే విరేచనాలు లేదా రక్తవిరేచనాల వంటి సమస్యలకు దానిమ్మ తొక్క పొడి అద్భుతంగా పనిచేస్తుంది. గ్లాసు మజ్జిగలో దానిమ్మ తొక్కల పొడిని, కొద్దిగా వేయించిన జీలకర్ర పొడిని కలిపి తాగాలి. ఇది కడుపులోని హానికరమైన బ్యాక్టీరియాను చంపి, పేగుల వాపును తగ్గిస్తుంది. జీర్ణక్రియను సమతుల్యం చేయడంలో ఇది కీలకంగా మారుతుంది. జుట్టు రాలడం - చుండ్రుకు పరిష్కారం: దానిమ్మ తొక్కలు జుట్టు కుదుళ్లను బలపరుస్తాయి. వీటిని జుట్టుకు పట్టించడం వల్ల జుట్టు రాలడం తగ్గడమే కాకుండా చుండ్రు సమస్య నుండి శాశ్వత ఉపశమనం లభిస్తుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు జుట్టును ఆరోగ్యంగా ఉంచుతాయి. మొలల సమస్యకు ఆయుర్వేద విరుగుడు: మలబద్ధకం, మొలల సమస్యతో బాధపడేవారు ఆయుర్వేద నిపుణుల సలహా మేరకు దానిమ్మ పొడిని మజ్జిగతో కలిపి తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరిచి, మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967